# ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ శుభాకాంక్షలు

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ, ఆగస్టు 29న తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటారని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి తెలుగు భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వివరించారు. ఇక, అంతరిక్ష రంగంలో భారత్ దూసుకెళుతోందని అన్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందని వెల్లడించారు. చంద్రయాన్-3 విజయానికి గుర్తుగా అంతరిక్ష దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది తొలిసారి అంతరిక్ష దినోత్సవం జరుపుకుంటున్నామని మోదీ వివరించారు. గతంలో లేని విధంగా ఇప్పుడు స్పేస్ సైన్స్ పట్ల యువత ఆకర్షితమవుతోందని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి రావాలన్న పిలుపుతో యువత నుంచి స్పందన వచ్చిందని, క్రియాశీల రాజకీయాల వైపు యువత మొగ్గుచూపుతోందని ప్రధాని వెల్లడించారు. ఈ ఏడాది హర్ ఘర్ తిరంగా ప్రచారం పెద్ద ఎత్తున చేపట్టామని, ఆ పిలుపును అందుకుని ఇళ్లు, దుకాణాలు, కార్యాలయాల వద్ద జెండాలు ఆవిష్కరించారని వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవం అనేది ఒక సామాజిక ఉత్సవంగా మారిందని తెలిపారు. నాడు స్వాతంత్ర్య పోరాటంలో అన్ని వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయని, రాజకీయ నేపథ్యం లేకున్నా స్వాతంత్ర్యం కోసం పోరాడారని వెల్లడించారు. ఇప్పుడు వికసిత భారత్ సాకారానికి కూడా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని చాటాలని మోదీ పిలుపునిచ్చారు.

# మంకీపాక్స్ నిర్ధారణ కిట్ ఉత్పత్తి చేసిన ఏపీ మెడ్‌టెక్

మొదటి పేజి తరువాయి

కరోనా సమయంలో ఆరోగ్య రంగానికి అవసరమైన అనేక దేశీయ ఉత్పత్తులను అందించిన మెడ్‌టెక్ జోన్ తాజాగా మంకీపాక్స్ నిర్ధారణ కోసం దేశీయంగా తొలి ఆర్టీ %-% పీసీఆర్ కిట్‌ను ఉత్పత్తి చేసింది. తమ భాగస్వామ్య ట్రాన్సేషియా డయాగ్నస్టిక్స్ ప్రైవేటు లిమిటెడ్‌తో కలిసి ఎర్బాఎండీఎక్స్ మంకీపాక్స్ ఆర్టీ %-% పీసీఆర్ పేరుతో ఈ కిట్‌ను అభివృద్ధి చేసింది. ఎంపాక్స్ నిర్ధారణకు దేశీయంగా రూపొందించిన తొలి టెస్టింగ్ కిట్ ఇదేనని శనివారం మెడ్‌టెక్ ప్రకటించింది. ఈ కిట్ కు ఐసీఎంఆర్, సీడీఎస్‌సీవో నుండి అత్యవసర అంగీకారం లభించినట్లు సంస్థ ప్రకటించింది. ఆరోగ్య రంగంలో మన దేశ ప్రతిభకు ఇదే తార్కాణమని మెడ్‌టెక్ సీఈవో జితేంద్ర శర్మ తెలిపారు. రెండు వారాల్లో ఈ కిట్ ను మార్కెట్‌లో అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

# ప్రధాని మోదీకి పాక్ ఆహ్వానం.. ఎందుకంటే?

మొదటి పేజి తరువాయి

వచ్చే అక్టోబర్ లో నిర్వహించబోయే కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ (సీహెచ్ జీ) సమావేశంలో పాల్గొనేందుకు రావాలని కోరింది. మోదీతో సహా షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో)కు చెందిన ఇతర నేతలనూ పిలిచింది. ఈ సదస్సును ఇస్లామాబాద్ లో నిర్వహించేందుకు పాక్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. గతేడాది ఈ సమావేశం బిష్కెక్ లో జరగగా.. విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరయ్యారు.

ఏమిటీ సీహెచ్ జీ..

ప్రాంతీయ భద్రత, మధ్య ఆసియా దేశాలతో సహకారం వంటి అంశాల పర్యవేక్షణకు ఏర్పాటైందే కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ (సీహెచ్ జీ). రష్యా, చైనా నేతృత్వంలోని సీహెచ్‌జీలో భారత్, పాక్ సభ్యులుగా ఉన్నాయి. ప్రస్తుతం పాకిస్థాన్ దీనికి అధ్యక్షత వహిస్తోంది. అక్టోబర్ 15-16 తేదీల్లో సీహెచ్ జీ శిఖరాగ్ర సదస్సుకు ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ప్రత్యక్షంగా పాల్గొనే వీలు కుదరని నేతల కోసం వర్చువల్ విధానం ఏర్పాటు చేస్తారా లేదా అనేది పాక్ ఇంకా వెల్లడించలేదు.

మోదీ సుముఖంగా లేరట..

పాకిస్థాన్ తో అంతంత మాత్రంగానే ఉన్న సంబంధాలు, అక్కడ భద్రతా ఏర్పాట్లపై అనుమానాల నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ సదస్సుకు హాజరయ్యేందుకు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. ఈసారి కూడా విదేశాంగ మంత్రి జైశంకర్ ను పంపించే అవకాశం ఉందని అనధికారిక సమాచారం. అయితే, జమ్మూలో ఇటీవలి ఉగ్రదాడుల నేపథ్యంలో విదేశాంగ మంత్రి భద్రతపై నిఘా వర్గాలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. 2015లో అప్పటి మన విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్థాన్ లో పర్యటించారు. అదే చివరి పర్యటన. ఆ తర్వాత భారత్ నుంచి కేంద్రంలోని పెద్దలు ఎవరూ పాక్ లో పర్యటించలేదు.

# హెజ్బొల్లా టార్గెట్ గా లెబనాన్ పై రాకెట్ల వర్షం కురిపించిన ఇజ్రాయెల్

మొదటి పేజి తరువాయి

వంద ఫైటర్ జెట్లతో రాకెట్ల వర్షం కురిపించింది. లెబనాన్ లోని హెజ్బొల్లా రాకెట్ లాంఛర్ బారెల్స్ ను ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ మీడియా వెల్లడించింది. ప్రతీకారంగా ఇజ్రాయెల్ పైకి 320 క్షిపణులను ప్రయోగించినట్లు హెజ్బొల్లా ప్రకటించింది. అయితే, ఈ క్షిపణులను తాము మధ్యలోనే కూల్చేశామని ఇజ్రాయెల్ వివరణ ఇచ్చింది. దీనిపై ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ.. తమపై దాడి చేస్తే రెట్టింపు స్థాయిలో ప్రతిదాడి చేస్తామని హెచ్చరిస్తూ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కాగా, హెజ్బొల్లా దాడుల నేపథ్యంలో దేశంలో 48 గంటల ఎమర్జెన్సీ ప్రకటించినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి గాలంట్ ప్రకటించారు. మరోవైపు, కైరోలో బంధీల విడుదలకు సంబంధించి నిఘా సంస్థల ప్రతినిధులు మొసాద్, షిన్ బెట్ చీఫ్ లు చర్చలకు వెళ్లారు.

ఫాద్ షుక్రు హత్యకు ప్రతీకారం..

తమ నేత ఫాద్ షుక్రు హత్యకు ప్రతీకారంగా తొలివిడత దాడిని మొదలుపెట్టినట్లు హెజ్బొల్లా ప్రకటించింది. ఇజ్రాయెల్ లోని 11 స్థావరాలను లక్ష్యంగా చేసుకొని 320 కత్యూషా రాకెట్లను ప్రయోగించినట్లు వివరించింది. కాగా, సైనిక శిక్షణ, ఆయుధ సరఫరా విషయంలో హెజ్బొల్లాకు ఇరాన్ పూర్తి సహకారం అందిస్తున్నట్లు సమాచారం. సిరియా పాలకులు కూడా హెజ్బొల్లాకు అండగా ఉన్నట్లు అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. 2022 లో జరిగిన లెబనాన్ పార్లమెంట్ ఎన్నికల్లో హెజ్బొల్లా సంస్థ 13 సీట్లు గెలుచుకుంది. అయితే, హెజ్బొల్లాను అమెరికా ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.

## రాజధాని అమరావతి ప్రాంతంలో 4 మెగా పార్కులు : మంత్రి నారాయణ

మొదటి పేజి తరువాయి

నాలుగు మెగా పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) సీఎండీ లక్ష్మీ పార్థసారధి భాస్కర్‌తో కలిసి ఆయన శనివారం ఏడీసీ అభివృద్ధి చేసిన వెంకటపాలెం నర్సరీ, శాఖమూరు సెంట్రల్ పార్కులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజధానిలో ఆహ్లాదకరమైన ఉద్యానవనాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజధానికి వచ్చే వారికి ఆహ్లాదాన్ని పంచేందుకు బ్లూ, గ్రీన్ కాన్సెప్ట్‌తో పర్యాటక ప్రాజెక్టులను చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఆరు నెలల్లో రాజధానిలో నాలుగు పెద్ద పార్కులు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. 300 ఎకరాల్లో శాఖమూరులో సెంట్రల్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. శాఖమూరు, అనంతవరం, నీరుకొండ ప్రాంతాల్లో సుందరమైన రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. శాఖమూరు సెంట్రల్ పార్క్‌లో బోటింగ్‌కు అనువుగా 50 ఎకరాల్లో రిజర్వాయర్‌ను నిర్మించి పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నీరుకొండలో 500 ఎకరాల్లో వాటర్ లేక్స్ ఏర్పాటుకు సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర సచివాలయం ముందు 21 ఎకరాల్లో మల్కాపురం పార్కులను ఏర్పాటు చేసి వీటిలో విభిన్న రకాల ఔషధ మొక్కలను పెంచుతున్నామని మంత్రి నారాయణ వివరించారు.

# నేరాలకు పాల్పడేవారికి ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి

మోదీ గట్టి హెచ్చరిక చేశారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు వీలుగా చట్టాలను మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన వార్నింగ్ ఇచ్చారు. మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమని అన్నారు. "మహిళల భద్రత చాలా ముఖ్యం. మహిళలపై జరిగే నేరాలు క్షమించరానివి. ఈ విషయాన్ని నేను మరోసారి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు చెబుతాను. దోషులు ఎవరైనా సరే వారిని విడిచిపెట్టొద్దు" అని అన్నారు. కోల్‌కతాలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం ఘటనతో పాటు కొన్ని వారాల దేశవ్యాప్తంగా మహిళలపై వెలుగుచూస్తున్న నేరాలపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలోని జల్‌గావ్‌లో జరిగిన 'లాఖ్‌పతీ దీదీస్ సమ్మేళన్' కార్యక్రమంలో పాల్గొని మోదీ ప్రసంగించారు. ఏడాదికి లక్ష రూపాయలకు పైగా ఆదాయం ఆర్జిస్తున్న 'లాఖ్‌పతి దీదీస్'తో (స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు) మోదీ ముచ్చటించారు. తన మూడవ దఫా ప్రభుత్వంలో కొత్తగా 11 లక్షల మంది లాఖ్‌పతి దీదీలుగా మారారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వయంసహాయక సంఘాలకు రుణ పంపిణీ కోసం రూ. 5,000 కోట్ల బ్యాంకు నిధులను విడుదల చేశారు. ఈ భారీ మొత్తం 2.35 లక్షల స్వయం సహాయక సంఘాలకు చెందిన 25.8 లక్షల మంది సభ్యులకు పంపిణీ చేయనున్నారు. కాగా ఏడాదికి రూ.లక్షకు పైగా ఆదాయం పొందుతున్న మరో 3 కోట్ల మంది 'లాఖ్‌పతి దీదీ'లను తయారు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. 'లాఖ్‌పతీ దీదీస్ సమ్మేళన్' కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని నిర్మాణానికి కౌంట్ డౌన్

మొదటి పేజి తరువాయి



కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత అమరావతి. ఈ టర్మ్ కంప్లీట్ అయ్యేలోగా అమరావతిని పూర్తి చేయాలని కూడా గట్టిగా నిర్ణయించుకుంది అని అంటున్నారు. అమరావతి రాజధానిని నిర్మించిన తరువాతనే ఎన్నికలకు వెళ్లాలని కూడా చంద్రబాబు పట్టుదల మీద ఉన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన తరువాత డే వన్ నుంచి ఆయన ఇదే పని మీద ఉన్నారు. ఈ విషయంలో కేంద్ర పెద్దలను ఒప్పించారు. ప్రపంచ బ్యాంకు నుంచి రుణాన్ని భారీ ఎత్తున పొందగలిగారు. ఇక అమరావతి రాజధాని నిర్మాణానికి వడివడిగానే అడుగులు పడుతున్నాయి. ఆర్థికంగా దన్ను ఉంది. అలాగే కేంద్ర ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉండడంతో అమరావతికి పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నాయి. దానికి తోడు చంద్రబాబు పలుకుబడితో కూడా అనేక పరిశ్రమలకు అమరావతి బాట పట్టనున్నాయి. అమరావతికి ఒక రూట్ వేస్తే చాలు అభివృద్ధి అందుకుంటుంది అన్న అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమరావతి రాజధాని మీద మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలే చేశారు. తొందరలోనే రాజధాని పనులు మొదలవుతాయని ఆయన ఒక శుభవార్తను అందించారు. అమరావతి రాజధాని పూర్తికి అరవై వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని నారాయణ చెప్పారు. ఈ మొత్తం నిధులు సరిపోతాయని ఆయన భావిస్తున్నారు. అయితే గతంలో లక్ష కోట్ల రూపాయలు అమరావతి రాజధానికి కావాలని గత టీడీపీ ప్రభుత్వం అంచనాలు వేసిన సంగతి విధితమే. ఇపుడు మరో అయిదేళ్ళ కాలం గడచిపోయింది కాబట్టి ఆ అంచనా వ్యయం కూడా భారీగా పెరగాలి. కానీ మంత్రి నారాయణ చెబుతున్న దానిని బట్టి చూస్తే సగానికి సగం బడ్జెట్ తగ్గిపోయింది. మరి దానికి కారణం ఏమిటి అన్నది తెలియాల్సి ఉంది. అమరావతికి సంబంధించి గత డిజైన్ల మేరకే ముందుకు సాగుతున్నారా లేక వేరే వారికి ఆ బాధ్యతలు అప్పగించి ప్రభుత్వం తాను అనుకున్న విధంగా నిర్మాణం పనులు పూర్తి చేస్తుందా అన్న చర్చ కూడా ఉంది. ఇంకో వైపు చూస్తే అమరావతిలో అయిదు వందల ఎకరాలతో అతి భారీ పార్క్ ని ఏర్పాటు చేస్తున్నారు. మూడు వందల ఏకరాలతో మరో భారీ పార్క్ ని నిర్మిస్తున్నారు. అంతే కాదు ఇంకో రెండు భారీ పార్కులకు కూడా డిజైన్లలో చోటు ఇచ్చారు. ఇలా చూస్తే కనుక అమరావతి రాజధాని గ్రీన్ అండ్ క్లీన్ గా కూల్ గా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు అని అంటున్నారు. అమరావతి విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని కూడా ప్రభుత్వం అంటోంది. అమరావతి రాజధాని నిర్మాణాన్ని ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీన ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధం అవుతోంది 2028 డిసెంబర్ నాటికి అమరావతి రాజధాని పూర్తి అవుతుందని నారాయణ మాటలను బట్టి అర్థం అవుతోంది. ఏది ఏమైనా అమరావతి రాజధానికి అన్నీ శుభ శకునములే అని కలసి వస్తున్నాయి. దాంతో ఏపీకి నవ రాజధాని నిర్మాణం కావడానికి కౌంట్ డౌన్ మొదలైంది. అంతే కాదు అమరావతిని ప్రపంచ రాజధానిగా తీర్చిదిద్దడానికి టీడీపీ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో మాస్టర్ ప్లాన్ రెడీ చేసింది. దాంతో రానున్న కాలంలో సంపద అంతా అమరావతి నుంచే రావచ్చు. ఏపీకి గ్రోత్ ఇంజన్ అంటే అమరావతి అని చెప్పుకునే రోజు వస్తుందని అంటున్నారు.

# రేవంత్ రెడ్డిలో రెండో కోణం ... నెక్స్ట్ ఆయనేనట ?



హైదరాబాద్ : తెలంగాణా రాష్ట్రం ఏర్పా డ్డాక కానీ అంతకు ముందు కానీ ఏ సీఎం సాహసించని విధంగా తెలంగాణా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అత్యంత డేరింగ్ స్టెప్ తీసుకున్నారు. దాంతో రేవంత్ రెడ్డి మీద నెటిజన్లతో పాటు హైదరాబాద్ పౌరులు అంతా ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఆడు మగాడ్రా బుజ్జీ అన్న పాపులర్ సినీ డైలాగుని రేవంత్ కి ట్యాగ్ చేసి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. హైదరాబాద్ అంటే పీస్ ఫుల్ సిటీ. కూల్ సిటీ. అన్ని కాలాలలోనూ ఆహ్లాదకరంగా ఉండే సిటీ. అలాంటి హైదరాబాద్ లో ఇపుడు చినుకు పడితే చాలు చిత్తడి అవుతోంది. అంతే కాదు ఏ మాత్రం భారీ వాన కురిసినా నీళ్ళు అన్నీ ఇళ్లలోకే పోతున్నాయి. ఎటు చూసినా ఆక్రమణల వల్లనే ఇలా జరుగుతోంది అని అందరికీ తెలుసు. చెరువులూ నాలాలు అన్నీ కూడా కబ్జాకు గురి అయిపోతున్నాయి. నీరు పల్లమెరుగు అంటే అది హైదరాబాద్ లో మాత్రం ఉత్త మాటే అవుతోంది. వాన పడితే వచ్చిన నీటికి దారి లేక జలఖడ్గంగా మారి జనం ప్రాణాలనే తీస్తోంది. ఈ నేపథ్యంలో చాలా అక్రమాలు పెద్దలవి ఉన్నాయని తెలిసి ఏ ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకోలేకపోయింది. దాంతో రేవంత్ రెడ్డి డేరింగ్ స్టెప్ తీసుకున్నారు. ప్రముఖ హీరో అన్నది కూడా చూడకుండా ఎన్ కన్వెన్షన్ ని కూల్చేశారు. దానికి కారణం కబ్జాలు ఉన్నాయని భావించడమే. అంతే కాదు ఈ విధంగా ఆయన ఒక గట్టి సందేశం పంపించారు. ఎవరైనా ఎలాంటి ఆక్రమణలు చేయాలనుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో కుదరదు అన్నదే ఈ సందేశం. అంతే కాదు రేవంత్ రెడ్డి ఎన్ కన్వెన్షన్ విషయంలో దాదాపుగా పదేళ్ల నుంచి పోరాడుతున్నారు. ఆయన కేసీఆర్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యేగా ఉండడంతో సభలోనే ప్రస్తావించారు. అది కేసీఆర్ సర్కార్ వల్ల కాలేదు. అందుకే రేవంత్ రెడ్డి వల్లనే జరిగింది అని అంటున్నారు. మరో వైపు చూస్తే ఎవరూ చేయలేరు అన్న పనిని చేసి చూపించడమే పనిగా పెట్టుకున్న రేవంత్ రెడ్డి తాజాగా మరింత మందిని హైడ్రా లిస్ట్ లో పెట్టారు అని అంటున్నారు అందులో బీఆర్ఎస్ కి చెందిన మాజీ మంత్రి మల్లారెడ్డి పేరు కూడా ఉందని అంటున్నారు. ఆయన కూడా చెరువులు నాలాలు అన్నీ ఆక్రమించే వర్శిటీలు ఆసుపత్రులు వంటివి కట్టారని ఆరోపణలు ఉన్నాయి. దాంతో హైడ్రా కన్ను ఆ వైపు ఉందని చెబుతున్నారు. అంతే కాదు మరో బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వరరెడ్డి మీద కేసు నమోదు అయింది అని అంటున్నారు. ఆయనకు సంబంధించిన ఒక యూనివర్శిటీని బఫర్ జోన్ లోనే నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. ఇలా చూస్తే చాలా మంది ఉన్నారని అంటున్నారు. ఎంతటి వారు అయినా తగ్గేది లేదు అన్నట్లుగా రేవంత్ రెడ్డి ఇస్తున్న ఈ సందేశం భాగ్యనగరానికి భాగ్యం తెచ్చేదిలా ఉంటుందని అంటున్నారు. గత కొన్నేళ్ళుగా హైదరాబాద్ చుట్టు పక్కనా దురాక్రమణలతో వానొస్తే నరకం చూస్తున్న వారికి ఇక మీదట కొత్త అనుభవం కనిపిస్తుంది అని అంటున్నారు. అంతే కాదు హైదరాబాద్ అభివృద్ధి మీదనే ఇప్పటిదాకామంత్రులు అందరు ముఖ్య దృష్టి పెట్టారు కానీ రేవంత్ రెడ్డి మాత్రం అభివృద్ధితో పాటు ఆక్రమణల మీద కూడా పెట్టారని అంటున్నారు. ఈ రెండవ కోణంలో ఎవరూ చూడలేదు కాబట్టే రేవంత్ ఈజ్ వెరీ స్పెషల్ అని అంతా అంటున్నారు. ఇపుడు హైదరాబాద్ లోని మధ్యతరగతి, సగటు జీవులు ఉద్యోగ వర్గాల అభిమానాన్ని ఒక్కసారిగా రేవంత్ రెడ్డి సాధించారు అని అంటున్నారు.

# రాష్ట్రంలో డెంగ్యూ కేసులు 36 శాతం పెరిగాయి

హైదరాబాద్: ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో బాధ పడుతున్నారని, పిట్టల్లాగా ప్రజలు చనిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రంలో డెంగ్యూ కేసులు 36 శాతం పెరిగాయన్నారు. డెంగ్యూ కేసులపై ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క సమీక్ష కూడా చేయలేదని చెప్పారు. ప్రభుత్వ దవాఖానల్లో మందులు లేవున్నారు. ప్రజారోగ్యం కంటే ఏదైనా ముఖ్యమైనది ఉన్నదా అని ప్రశ్నించారు.

హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ పరిస్థితి ఉందని చెప్పారు. డెంగ్యూపై సమీక్ష చేయకుండా.. విపక్షాలపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ రాజకీయాలకు రేవంత్ సర్కార్ తెరలేపిందన్నారు. హైడ్రా పేరుతో రాష్ట్రంలో హైడ్రామా నడుస్తున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఇంబ్బంది పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చీమకు కూడా హాని చేయని కుటుంబం పల్లా రాజేశ్వర్‌రెడ్డిదన్నారు. నోటీసులు ఇచ్చిన తర్వాత తప్పుంటే కూలగొట్టాలన్నారు. రాజకీయంగా పల్లాను ఎదుర్కోలేక ఆర్థికంగా దెబ్బ కొట్టాలని చూస్తున్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో పల్లా భూములు లేవని ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు నివేదికలు ఇచ్చాయి. జిల్లా కలెక్టర్ కూడా ఎన్‌వోసీ జారీచేశారు. హెచ్ఎండీఏ అనుమతితోనే కాలేజీ నిర్మాణం చేశారు. రికార్డులు పరిశీలించిన తర్వాత చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ ప్రేరిత విషయాల్లో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని చెప్పారు.

విద్యా సంస్థలు, దవాఖానలపై రాజకీయ కక్షలు ఎందుకని ప్రశ్నించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై అక్రమంగా ఆరు కేసులు పెట్టారన్నారు. రాష్ట్రంలోని అన్ని ఇంజినీరింగ్ కాలేజీలకు సీట్లు పెంచారు. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కాలేజీలకు మాత్రం సీట్లు తగ్గించారని వెల్లడించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయంగా కక్ష సాధించడం మంచిదికాదన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉద్యమ నాయకుడని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో నిక్కచ్చిగా నిజాయితీగా పనిచేసినటువంటి నాయకుడు. ఉద్యమంలో పోరాటం చేసి ఎన్నో కేసులు అయ్యి అరెస్టు అయ్యాడు. ఆనాడు ప్రభుత్వంలోనైనా, ప్రతిపక్షంలోనైనా ప్రజల పక్షాన ఒక నిబద్ధత కలిగిన నిజాయితీ గలిగిన ప్రజా ప్రతినిధిగా ఒక కార్యకర్తగా, ఒక ఉద్యమ నాయకుడిగా పనిచేశారు. కొంతమంది ఎమ్మెల్యేలను టార్గెట్ పెట్టుకొని కండువా కప్పుకోండి లేకపోతే మిమ్మల్ని ఇబ్బంది పెడతాం, మీ మీద అక్రమ కేసులు పెడతాం, మీ ఆస్తులు కూల్చేస్తాం అనే ధోరణితో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నది. పఠాన్ చేరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మీద అక్రమ మైనింగ్ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారు. రూ.300 కోట్ల ఫైన్ కట్టాలి అని నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరగానే అన్ని మర్చిపోయారు, కేసులు కూడా ఆటకెక్కాయని చెప్పారు. రుణమాఫీ పేరుతో మంత్రులు రోజుకో మాట మాట్లాడుతున్నారని చెప్పారు. సాంకేతిక కారణాల పేరుతో మంత్రులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీపై పెట్టిన గడువలన్నీ జోక్ అయ్యాయని ఎద్దేవాచేశారు.

ప్లానింగ్ లేక కుంటిసాకులు చెబుతున్నారని వెల్లడించారు. ఆర్మూర్‌లో రైతులు భారీ ధర్నా చేపట్టారని, తక్షణమే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పుల విషయంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు.

అప్పుల విషయంలో ఒక్కో మంత్రి ఒక్కో రకంగా మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హాయాంలో ఆస్తుల కల్పన చేశామని, అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని అందించామన్నారు. రూ.72 వేల కోట్లు రైతుబంధు ఇచ్చామని తెలిపారు. అప్పుల పేర్లు చెప్పి తప్పించుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అలవికాని హామీలు ఇచ్చి గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారు. ఎనిమిది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.68 వేల కోట్లు అప్పులు చేసింది. రేవంత్ రెడ్డికి అప్పుల గురించి మాట్లాడే హక్కుందా అని నిలదీశారు. రాష్ట్రం సమస్యల వలయంలో ఉంటే మీరు ఢిల్లీ ప్రయాణాలు చేస్తున్నారు. రాత్రికిరాత్రి వచ్చి ప్రతిపక్షాలపై దాడులు చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు.

# బలమైన సామాజిక వర్గం మద్దతు కోసం జగన్ ?

మొదటి పేజి తరువాయి

అయితే ప్రతీ పార్టీకీ బేస్ ఓటు బ్యాంక్ ఉంటుంది. అలాగే బ్యాక్ గ్రౌండ్ నుంచి మద్దతు ఇచ్చే గట్టి సామాజిక వర్గం ఉంటుంది. దాంతో ఆయా పార్టీలు మిగిలిన సామాజిక వర్గాలను కూడా ఆకట్టుకుని అన్నింటికీ ఒక గొడుగు కిందకు తెచ్చుకుంటే అధికార పీఠం కైవశం అవుతుంది. ఉమ్మడి ఏపీలో చూస్తే కాంగ్రెస్ కి చిరకాలంగా రెడ్డి సామాజిక వర్గం మద్దతు ఉంటూ వచ్చింది. విభజన తరువాత కాంగ్రెస్ రెండు రాష్ట్రాల్లో ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొన్నా పదేళ్ల తరువాత తిరిగి తెలం గాణాలో అధికారాన్ని చేపట్టింది. దాని వెనక రెడ్డి సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు ఉంది అన్న విశ్లేషణలు ఉన్నాయి.

ఇక ఏపీలో చూస్తే కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి 2011లో జగన్ పార్టీ పెట్టినపుడు బలమైన రెడ్డి సామాజిక వర్గం ఆయన వెంట నిలిచింది. ఆ మద్దతు పూర్తి స్థాయిలో కొనసాగడంతో వైసీపీ అద్భుతాలను రాజకీయంగా క్రియేట్ చేయగలిగింది. అప్పటికి దశాబ్దాల కాలంగా జనంలో ఉంటూ బలమైన పార్టీగా ఉన్న టీడీపీని ఢీ కొట్టి వైసీపీ అధికారం దక్కించుకుంది అంటే వెనక దన్ను కూడా కారణం. అయితే 2019 నుంచి 2024 మధ్య సాగిన వైసీపీ అయిదేళ్ల పాలనలో రెడ్లు చాలా ఇబ్బంది పడ్డారు అని చెబుతారు. వారు ఆశించిన విధంగా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఇతరత్రా ఏ విధమైన ప్రయోజనాలూ వైసీపీ ప్రభుత్వం నుంచి దక్కలేదు. పైగా వైసీపీ రూపొందించిన కొన్ని పాలసీల వల్ల రెడ్లు ఆర్థికంగా దెబ్బతిన్నారు అని కూడా చెప్పుకున్నారు. ముఖ్యంగా విద్యారంగం రియల్ ఎస్టేట్ రంగం, కాంట్రాక్టింగ్ రంగంలో రెడ్లు పూర్తిగా దెబ్బ తిన్నారు అని అంటున్నారు. ఈ మొత్తం పరిణామాలకు తోడు వైసీపీ అమలు చేసిన సోషల్ ఇంజనీరింగ్ పుణ్యమాని రాజకీయంగా రెడ్లు పూర్తిగా నష్టపోయారు అని అంటున్నారు. రెడ్లు వైసీపీని అధికారంలోకి తేవడానికి కారణమైన సంగతి వైసీపీ హై కమాండ్ విస్మరించి తన సొంత ఓటు బ్యాంక్ నిర్మాణం కోసం చేసిన ప్రయత్నాలూ బూమరాంగ్ అయ్యాయి. ఇలా రెండింటికీ వైసీపీ చెడిపోవడంతోనే 2024 ఎన్నికల వేళ వైసీపీ దారుణమైన ఓటమిని మూటకట్టుకుందని అంటున్నారు. అదే సమయంలో టీడీపీకి ఒక బలమైన సామాజిక వర్గం వెంట ఉండి పూర్తిగా సహకరించడం వల్లనే అధికారం దక్కింది అని కూడా చెబుతున్నారు. ఈ మొత్తం అన్ని అంశాలను పూర్తిగా సమీక్షించుకున్న మీదటనే వైసీపీ హై కమాండ్ వచ్చే ఎన్నికల కోసం పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించుకుంది. ఆది నుంచి వైసీపీకి అండగా నిలిచిన బలమైన రెడ్డి సామాజిక వర్గం అండను కూడా ఆ పార్టీ మరోసారి కోరుకుంటోంది. దానికి ఏమి చేయాలన్న దాని మీద కూడా ఫోకస్ పెడుతోంది అని ప్రచారం సాగుతోంది. వైసీపీకి హార్డ్ కోర్ లాంటి రాయలసీమ జిల్లాలు అలాగే రెడ్ల ప్రాబల్యం అధికంగా ఉండే నెల్లూరు జిల్లా 2024 ఎన్నికల్లో హ్యాండ్ ఇచ్చేశాయి. దాంతో రెడ్లను తమ వైపు తెచ్చుకోవడానికి వైసీపీ సిద్ధంగా ఉందని అంటున్నారు. మరి వైసీపీ దగ్గరకు తీస్తామంటే రెడ్లు కూడా ఆలోచిస్తారు కదా. తమ ప్రయోజనాలకు ఏ మేరకు వైసీపీ కాపాడుతుందో ఆ పార్టీ అజెండా ఏమిటి ఏ విధంగా గుర్తింపు ఇస్తుంది అన్నది బేరీజు వేసుకుంటారు కదా అన్న చర్చ కూడా ఉంది. వచ్చే ఎన్నికలు వైసీపీకి చాలా కీలకం. గట్టిగా చెప్పాలంటే చివరి చాన్స్ అని కూడా అంటున్నారు. అన్ని శక్తులూ కూడదీసుకుని వైసీపీని గెలిపించుకోవాల్సి ఉంది అని అంటున్నారు. ఏపీలో టీడీపీ కూటమి మీద వ్యతిరేకత వస్తే గెలుస్తామని అనుకోవడం కూడా భ్రమ అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే వైసీపీ బలమైన రెడ్డి సామాజిక వర్గం మీద ఫోకస్ పెడుతోంది అని ప్రచారం అయితే సాగుతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# చెరువులకు పట్టిన చెర విడిపిస్తాం: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



ప్రభుత్వంపై ఎంత ఒత్తిడి వస్తున్నా వెనక్కి తగ్గకుండా అక్రమ నిర్మాణాలను కూల గొడుతున్నట్లు తెలిపారు. చెరువులు ఆక్రమించిన వారి భరతం పడతామని హెచ్చరించారు. ఈమేరకు ఆదివారం హరేకృష్ణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అనంత శేష స్థాపన ఉత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. విధ్వంసానికి పాల్పడితే ప్రకృతి మనమీద కక్ష కడుతుందని వ్యాఖ్యానించారు. అధర్మం ఓడాలంటే యుద్ధం తప్పదన్న శ్రీకృష్ణుడి మాటలే తనకు స్ఫూర్తి అని చెప్పారు. భగవద్గీత బోధనానుసారం చెరువులను కాపాడుతున్నట్లు వెల్లడించారు.

మారథాన్ విజేతలకు బహుమతులు అందజేత

'ఎన్ఎండీసీ హైదరాబాద్' మారథాన్ విజేతలకు సీఎం రేవంత్ రెడ్డి గచ్చిబౌలి మైదానంలో బహుమతులు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. క్రీడా కార్యక్రమాలకే గచ్చిబౌలి స్పోర్ట్స్ విలేజ్‌ను వినియోగిస్తామని తెలిపారు. 2028 లో జరగబోయే ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లు అత్యధిక పతకాలు సాధించేలా కృషి చేస్తున్నామని వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇక ఖేలో ఇండియా నిర్వహణను తెలంగాణకు ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. 2036 ఒలింపిక్స్ నిర్వహణ బిడ్డింగ్‌ను భారత్ గెలిస్తే హైదరాబాద్‌లో గేమ్స్ నిర్వహించే అవకాశం ఇవ్వాలని కోరినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు.

## క్షేత్రస్థాయి నుంచి బిజెపి బలోపేతమే లక్ష్యం

### ఎమ్మెల్యే సుజనా చౌదరి



(శుభోదయం న్యూస్) : భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం గొల్లపూడి లోని ఆర్ కన్వెన్షన్ సెంటర్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ముఖ్యఅతిథిగా హాజరై బిజెపి శ్రేణులకు సభ్యత్వ నమోదు కార్యాశాల పై అవగాహన కల్పించారు. మొదటగా భరతమాత చిత్రపటానికి దీన్ దయాల్ ముఖర్జీ, శ్యాం ప్రసాద్ ముఖర్జీల చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుంచి బిజెపి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సెప్టెంబర్ 1న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన బిజెపి సభ్యత్వం పునరుద్ధరించుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్నారన్నారు. వికసిత్ భారత్ఏ2047 ' నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం సాధించాలనేది ప్రధాని మోడీ సంకల్పం అన్నారు. బిజెపి భావజాలాన్ని, సిద్ధాంతాలను, వికసిత్ భారత్ లక్ష్యానికి ప్రజలను అనుసంధానం చేయాలన్నారు.



ఇందుకు జాతీయస్థాయి నుంచి ప్రతి నగరం, గ్రామం, బూత్, స్థాయి వరకు పార్టీని విస్తరించాలన్నారు. టిడిపి, జనసేన, బిజెపి, కూటమి సహకారంతో తనకి పశ్చిమ నియోజకవర్గంలో47 వేల పైచిలుకు మెజారిటీ వచ్చిందని తమకి ఓటు వేయని వారిని కూడా ఆకర్షించి సమాజంలో ప్రతి వర్గాన్ని అక్కున చేర్చుకుంటానన్నారు. ప్రత్యర్థిని శత్రువుగా చూడబోమని ప్రత్యర్థులందరూ తమకు మిత్రులేనన్నారు. ప్రత్యర్థుల మన్ననలు పొందేందుకు ప్రజా సేవకుడిగా నిరంతరం పాటు పడతానని తెలియజేశారు. త్వరలోనే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని మహిళలందరికీ భారతీయ జనతా పార్టీలో సమాన అవకాశాలు కల్పిస్తామన్నారు. ఎన్డీయే కూటమితో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతూ అవినీతి రహిత పాలన అందిస్తామన్నారు.ప్రతి ఒక్కరూ పండుగ వాతావరణం లో కార్యాశాల సభ్యత్వ నమోదులో ఉత్సాహంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క బీజేపీ కుటుంబ సభ్యుడు బాధ్యతగా తీసుకొని లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అడుగులు వేయాలన్నారు. బిజెపి ఆవిర్భావం నుంచి ఒక సిద్ధాంతంతో కార్యకర్తల బలంతో ముందుకు వెళుతుందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సిద్ధాంతంతో అందరం ఐక్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామిని శర్మ, రాజమండ్రి ఇంచార్జ్ భగవాన్, మైలవరం అసెంబ్లీ కన్వీనర్ నూతలపాటి బాల కోటేశ్వరరావు, మీడియా కన్వీనర్ పాతూరి నాగభూషణం, మువ్వల వెంకటసుబ్బయ్య, శ్రీనివాస్ రాజు, కిలారు దిలీప్, ఆర్ముగం, బోగవల్లి శ్రీధర్, శ్రీకాంత్, పైలా సోమి నాయుడు, బబ్బూరి శ్రీరామ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఐ ఈరన్న మర్యాదపూర్వకంగా కలిసిన చేనేత కార్మికులు



యాడికి (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ ఈరన్న ను జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం నాయకులు జిల్లా కన్వీనర్ మామిళ్ళ నారాయణస్వామి జిల్లా కార్యదర్శి పెనుగొండ నాగభూషణం తాడిపత్రి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మంజునాథ ఆచారి తాడిపత్రి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేల్పుల మల్లికార్జున జిల్లా ఉపాధ్యక్షులు పుట్లూరు నరసింహులు యాడికి మండల కన్వీనర్ కోదండరావ్ మధు ఆచారి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువా కప్పి పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . చేనేత కార్మికుల స్థితిగతులపై ఆర్థిక పరిస్థితులపై చర్చించడం జరిగింది. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడడం జరిగింది. యాడికి మండల కేంద్రంలో దాదాపు 6000 మగ్గాలు ఉన్నాయని వారందరూ కూడా మాస్టర్ వివర్స్ తో ఆధారపడి ఉన్నారని తెలియజేయడం ఇటీవల కాలంలో ఎన్నికల ముందు నుంచి మాస్టర్ వీవర్స్ సిండికేట్ గా ఏర్పడి చీరలకు కూలి రేటు తగ్గించారని చేనేత కార్మికుల తరఫున తెలియజేయడం జరిగింది. భవిష్యత్తులో మేము చేయబోయే కార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలను అందించాలని కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. సిఐ ఈరన్న సానుకూలంగా స్పందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సోమ రాజేష్, హాజీ పీరా , పామిశెట్టి రామాంజనేయులు , పులి శెట్టి రామాంజనేయులు ,మామిళ్ళ చంద్ర తదితరులు ఉన్నారు.

## హెల్మెట్ ధారణపై అవగాహన

### హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు



ఇబ్రహీంపట్నం (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : హెల్మెట్ వినియోగంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఇబ్రహీంపట్నం పోలీసులు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలని సూచన, ద్విచక్ర వాహనదారులకు మొదటి హెచ్చరికగా కౌన్సిలింగ్ ఇచ్చి ఫైన్ విధింపు. హెల్మెట్ వినియోగంతో ప్రాణాలకు రక్షణ ఉంటుందని అవగాహన కల్పిస్తున్న ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులు.

## శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో వేమన సాహితీ యాత్ర




తనకల్లు ( శుభోదయం న్యూస్):రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి తెలుగు పండితులు, కవులు, మేధావులు ప్రజా కవి వేమన పద్యాల గురించి,తెలుగు కవితా ప్రావీణ్యం గురించి నేటి యువతకు తెలపాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి రచయితలు,కవులు కదిరి ప్రాంతం నుంచి యాత్ర ప్రారంభించి గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలో వేమన స్మారక మందిరం వద్ద వేమన సాహితీ,పద్యాల గురించి ప్రథమ కవితాగాన కార్యక్రమం నిర్వహించి తదుపరి నంబుల పూలకుంట మండలంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచింది గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు పొందిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద ద్వితీయ కవితా గానం చేసి నేటి ఆధునిక కాలంలో తెలుగు భాషకు తగ్గుతున్న ఆదరణను వివరిస్తూ అమ్మవంటి తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తెలుగువారమైన మనపై ఉందని తెలుపుతూ కవితా సమ్మేళనం ముగింపు పలికారు నిర్వాహకులు.ఈ వేమన సాహితీ యాత్రలో శ్రీ సత్యసాయి జిల్లా రచయిత సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా మరియు నిర్వాహకులు .చిన్నా రావ్ .బాబా ఫక్రోద్దీన్,%ఖ%.శంకర నారాయణ రాజు , .రాజశేఖర్ , రచయితలు ఉమ్మర్ ఫారూఖ్ , చదువుల బాబు,రామ బ్రహ్మం ,గాయత్రి దేవి,స్రవంతి,హసీనా భేగం , హలీమా మరియు తెలుగు ఉపాధ్యాయులు,రచయితలు, కవులు పాల్గొన్నారు.




## నూతన ఎమ్మార్వో కి ఘనంగా సత్కరించిన బిజెపి శ్రేణులు

తనకల్లు (శుభోదయం న్యూస్) :తలుపుల మండలం నూతన ఎమ్మార్వో కి స్వీట్లు తినిపిస్తూ పూలదండ మరియు శాలువాలతో బిజెపి శ్రేణులు సత్కరించడం జరిగింది. బిజెపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు ముచ్చుకోట్ల గోవర్ధన్, కిసాన్ మోర్చా జిల్లా సీడ్స్ కోకన్వీనర్ చౌదయ్య, మండలం ప్రధాన కార్యదర్శి తలుపుల ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, ఎస్ సి మోర్చా మండల అధ్యక్షులు కోలా ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, బిజెపి నాయకులు గంగప్ప, సుధాకర్, రాజేష్ మరియు బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్కచెల్లెమ్మలను లక్షాధికారులు చేయడం కోసమే "లఖ్ - పతి దీదీ" అమలు

### జిల్లాలో 887 స్వయం సహాయక సంఘాల లఖ్ - పతి దీదీలకు రూ.80.56 కోట్ల బ్యాంకు రుణాల పంపిణీ



యాడికి (శుభోదయం న్యూస్) :కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "లఖ్ – పతి దీదీ' కార్యక్రమం కింద మహిళలను సత్కరించే కార్యక్రమం యాడికి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఆదివారం జరిగింది. డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు పొంది రుణాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందిన ఐదుగురు మహిళలకు ప్రశంస పత్రాలు అందజేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మండల కన్వీనర్ రుద్రమ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న డ్వాక్రా రుణాలు, శ్రీనిధి, సబ్సిడీ రుణాలు వినియోగించుకొని మహిళలు స్వశక్తితో ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, ఏపీఎం చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ దటియాల ఆది, ని ట్టూరు సర్పంచ్ ఈశ్వరమ్మ, నరసింహా చౌదరి, గోపి, నీలకంఠ రెడ్డి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు..

## ఎంపీ గురుమూర్తి, ఆర్టీసీ అధికారులతో కలిసి తిరుపతి బస్టాండులో సమీక్షా సమావేశం



తిరుపతిలో (శుభోదయం న్యూస్) : ఇంటర్ మోడల్ బస్టాండ్ నిర్మించేందుకు కార్యాచరణ వేగవంతం అయ్యింది. నిర్మాణ పనులకు టెండర్లు పిలిచి వేగవంతం చేయాలని కోరుతూ గత వారం ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని తిరుపతి ఎంపీ డా. గురుమూర్తి కలిసి చర్చించిన తరువాత త్వరిత గతిన పనులు మొదలయ్యేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో నేడు నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్ సీఈఓ ప్రకాష్ గౌర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ పూజా మిశ్రా తిరుపతి విచ్చేశారు. తిరుపతి బస్టాండులో సమీక్షా సమావేశం నిర్వహించిన పిదప బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించి వివరాలను తెలుసుకొన్నారు. అనంతరం తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ మల్టి మోడల్ బస్టాండ్ నిర్మాణ పనులు వైఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృత్వం లోని గత ప్రభుత్వ హయాంలోనే అన్ని అనుమహులు వచ్చాయని కానీ బస్టాండ్ డిజైన్ లలో కొన్ని మార్పులు కోరడంతో అవి సిద్ధం అయ్యేలోగా ఎన్నికల కోడ్ రావడంతో నిర్మాణ ప్రక్రియ ఆగిందని అన్నారు. ఇంటర్ మోడల్ బస్టాండ్ నిర్మాణం భవిష్యత్ ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధునాతనంగా నిర్మిస్తున్నారని అన్నారు. ఈ నిర్మాణాలు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండనున్నాయని ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా బస్ టెర్మినల్, వాణిజ్య సముదాయాలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, బస్టాండ్, రైల్వే స్టేషన్ ని అనుసంధానం చేస్తూ స్కై వాక్, డార్మెటరీలు, ఎలక్ట్రిక్ బస్సులు ఛార్జింగ్ చేసేందుకు అనుకూలంగా ఛార్జింగ్ స్టేషన్ మొదలగు సౌకర్యాలతో రూపుదిద్దుకోనుందని ఆయన తెలియజేసారు. ఈ నిర్మాణానికి సంబంధించి ఏవైనా పరిపాలన అనుమతులు అవసరమైన పక్షంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన స్పందించినట్లయితే టెండర్లు పూర్తయి త్వరలో పనులు మొదలవుతాయని ఎంపీ డా. గురుమూర్తి తెలియజేసారు.

## కావలి రూపు రేఖలు మారబోతున్నాయి - కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



కావలి (శుభోదయం న్యూస్) :రానున్నఐదేళ్లలో కావలిప్రాంతం అభివృద్ధిచెంది కావలిరూపురేఖలు మారబోతున్నాయని కావలి ఎమ్మెల్యే దగుమాటివెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.దికావలి కిరణా మార్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి - నారాయణ కల్యాణ మండపంలో జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలిఎమ్మెల్యే దగుమాటివెంకట క్రిష్ణారెడ్డి విచ్చేశారు. కిరాణా వ్యాపారులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు.. ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ పెద్దపెద్ద సూపర్ మార్కెట్ లు వస్తున్న తరుణంలో ఎన్నోఇబ్బందులు



ఎదుర్కొంటూ కిరాణాషాపు యజమానులు వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు.. ప్రతి ఒక్కరూ నాణ్యమైనసరకులు అందిస్తూ, కష్టమర్లఅభిమానాన్ని చురగొనాలని, వ్యాపారాలను విస్తరించాలని తెలిపారు. వ్యాపారులను అధికారులు ఇబ్బందులుపెట్టకుండా తగు ఆదేశాలుఇవ్వడం జరిగిందన్నారు..తమ ప్రభుత్వంలో అన్యాయాలు, అక్రమాలు జరగవని సాఫిగావ్యాపారాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు.. ముఖ్యమంత్రిమనపై ప్రత్యేకశ్రద్ధ చూపుతున్నారన్నారు. రామాయపట్నంపోర్టు, ఎయిర్ పోర్టు, ఫిషింగ్ హార్బర్, పారిశ్రామిక సంస్థలరాకతో కావలికనకపట్నం కాబోతున్నదని తెలిపారు.. కావలి ఒక గొప్ప నగరం కావడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుదామని అన్నారు.. మన తల్లిదండ్రులను ప్రేమించి నట్లే కావలినికూడా ప్రేమించాలని పిలుపునిచ్చారు.. నూతనకమిటి సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపి సత్కరించారు.. ఈ కార్యక్రమంలో కావలిపట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండకిషోర్ బాబు, జిల్లాఉపాధ్యక్షులు బీదగిరిధర్, పలగాటి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, పోతుగంటి శ్రీకాంత్, ఆర్య వైశ్యసంఘం కావలిఅధ్యక్షులు తటవర్తి రమేష్, తిరివీధి ప్రసాద్, జనసేన కావలినియోజకవర్గం ఇంచార్జి అలహరిసుధాకర్, తదితరులు పాల్గొన్నారు..



## నేడు "పీ.జీ.ఆర్.ఎస్ - మీకోసం" నిర్వహించడం లేదు: కలెక్టర్ ప్రశాంతి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):శ్రీకృష్ణాష్టమి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ శెలవు దినము ప్రకటించిన దృష్ట్యా ఆగస్ట్ 26 సోమవారం కలెక్టరేట్ లో, డివిజన్, మునిసిపల్ , మండల కేంద్రాలలో నిర్వహించాల్సిన" ప్రజా సమస్యల పరిష్కార వేదిక " మీ కోసం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్జీలు ఇచ్చేందుకు వచ్చే అర్జీదారులు, జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి, అర్జీలు అందజేసేందుకు వ్యయ ప్రయాసలకోర్చి ఆయా ప్రభుత్వ కార్యాలయాలకు ఆగస్ట్ 26 వ తేదీ సోమవారం రావద్దని తెలియ చేయడమైనది.

## సమాజ సేవలో అందరూ భాగస్వామ్యం కావాలి ఉచిత వైద్య శిబిరంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) :సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. స్థానిక 46వ డివిజన్లో ఆనంద నగర్ మదర్ థేరిసా విగ్రహం వద్ద డివిజన్ టీడీపీ ప్రెసిడెంట్ మండల రవి కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖర్చుతో కూడుకున్న వైద్యం చేయించుకునేందుకు పేద ప్రజలు చాలా అగచాట్లు పడుతున్నారని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా వారికి చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పేదల ఇబ్బందులను గుర్తించి ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన మండల రవి కుమార్ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అభినందించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి 200 మంది పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ బాలస్ ఆర్థోపెడిక్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కె.వి బాలసుబ్రమణ్యం, శ్రీలత హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అనుసూరి ప్రియాంక, స్మైల్ ఫస్ట్ దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ డి.వి.ఎస్ కృష్ణ, డాక్టర్ కంచర్ల హరీష్ తదితరులు వైద్య సేవలు అందించారు. ఆ వైద్యులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తో కలిసి స్థానిక టీడీపీ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేనా మహిళలకు ఇచ్చే గౌరవం..? -ఎమ్మెల్యే శిరీష దేవి



రంపచోడవరం, (శుభోదయం న్యూస్) :రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రియ శిష్యుడు, వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుపై రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వంలో మహిళల పట్ల ఎటువంటి గౌరవం ఇవ్వని వ్యక్తులను రాజకీయంగా సపోర్ట్ ఇచ్చి మహిళలను అగౌరవ పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతబాబు పలు అక్రమాలకు పాల్పడటమే కాకుండా మహిళలను వేధించాడని ఆమె ఆరోపించారు. మహిళా ఉద్యోగులను లైంగిక ఇబ్బందులకు గురిచేసేవాడన్నారు. అడ్డంగా దొరికిపోయి మార్ఫింగ్ వీడియో అంటూ బుకాయిస్తున్నాడన్నారు. అనంతబాబు ఇలాంటి వాడని ఏజెన్సీలో అందరికీ తెలుసన్నారు. అనంతబాబుకు ఓ మహిళతో ఉన్న వివాహేతర సంబంధాన్ని బయట పెడతాడన్న అనుమానంతోనే నాడు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేశాడని, అనంతబాబు ఎందరినో హత్యచేసిన ఘనత అయనకు ఉందన్న విషయం అందరికీ తెలిసిందేనని ఆమె అన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ధైర్యం చెప్పిన ఎంపి పురందేశ్వరి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) :రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులను ఎంపి పురందేశ్వరి ధైర్యం చెప్పి ఆసుపత్రిలో జాయిన్ చేశారు. రాష్ట్ర పర్యటన లో భాగంగా అటు వైపు ప్రయాణిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తను వెళ్ళి మార్గంలో రోడ్డుపై ప్రమాదం జరగటం గమనించిన తన కారు ను ఆపించి ప్రమాదస్తులకు చేరుకుని బాధితురాలి తో స్వయం గా ఆమె మాట్లాడారు. అనంతరం రోడ్డు ప్రమాద బాధితురాలిని జి.ఎస్.ఎల్. ఆసుపత్రిలో చేర్పించి ఆసుపత్రి యాజమాన్యం కు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆమె వెంట రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ తదితరులు ఉన్నారు.

### కదిరి నుంచి తలుపుల మీదుగా

## రాయచోటికి ఆర్టిసి బస్సు




తనకల్లు (శుభోదయం న్యూస్):కదిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉదయం కదిరిలో 7 గంటలకు బయలుదేరి తలుపుల మీదుగా పెద్దన్నవారిపల్లి, ఎర్రగుడి తండా ,రాశి పల్లి,కుప్పం,మీదుగా నాగుల గుట్లపల్లి 9.30 చేరుకొనిఅక్కడనుండి తిరిగి తలుపుల వస్తుంది. తలుపుల నుండి 11 గంటలకులి సిద్ధారెడ్డిపల్లి, అద్దాల మరి క్రాస్ చక్రాయపేట, నాగుల గుట్లపల్లి, కోనంపేట, లక్కిరెడ్డిపల్లి మీదుగా రాయచోటికి వెళ తుంది.తిరిగి రాయచోటి నుంచి తలుపులకు చేరుకుంటుందని సాయంత్రం తిరిగి నాగుల గుట్లపల్లి చేరుకుంటుంది. ప్రయాణికులు గమనించవలసిందిగా ఆర్టీసీ సిబ్బంది తెలిపారు.

## శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము ను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి సుజాత



తనకల్లు (శుభోదయం న్యూస్): నవ నరసింహుని క్షేత్రములలో కెల్ల భక్త ప్రహ్లాద సమేతముగా స్వయంభూగా వేలశియున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయమునునకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి గౌరవనీయులైన శ్రీమతి. సుజాత సందర్శించారు.ఆలయ తూర్పు రాజగోపురము వద్ద నుండి



పూర్ణకుంభముతో ఆలయ ఆలయ కార్యనిర్వహణాధికారి వెండిదండి శ్రీనివాస రెడ్డి, ఉపప్రధాన అర్చకలు శ్రీ.ఎ.కుమార్ రాజాచార్యులు, ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీస్వామి, ఆమ్మవార్ల ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీస్వామి వారి చిత్ర పటము, శేషవస్త్రములతో సత్కరించడమైనది తీర్థ ప్రసాదములు సమర్పించడమైనది.

## పేదలను లక్ష్యాధికారులను చేయడమే
# లఖ పతి దీదీ యోజన పథకం ఉద్దేశం
### లఖ పతి దీదీ యోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల నాయకులు



నల్లచెరువు( శుభోదయం న్యూస్ ) :పేదలను లాక్ష్యాధికారులను చేయడమే లఖ పతి దీదీ యోజన పథకం ముఖ్య ఉద్దేశమని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏపీఎం రవీంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లఖ పతి దీదీ యోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళను లక్ష్యాధికారులను చేయడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.ఇందులో భాగంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు.ఈ పథకం మహిళలు తమ కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు.దేశ ప్రధాన మంత్రి లఖ పతి దీదీ యోజన పథకం ప్రారంభోత్సవాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు.అనంతరం ఏపీఎం రవీంద్ర మాట్లాడుతూ మండల వ్యాప్తంగా లఖ పతి దీదీ యోజన పథకకానికి అర్హులుగా 2500 మంది మహిళా సభ్యులను గుర్తించినట్లు తెలిపారు.సంవత్సర కుటుంబ




ఆదాయం లక్ష రూపాయల లోపు ఉన్న మహిళా సంఘాల సభ్యురాళ్లందరూ ఈ లఖ పతి దీదీ యోజన పథకానికి అర్హులన్నారు.2024 నుండి 2029లోపు ఈ మహిళా సభ్యురాళ్ళందరిని లక్షాధికారులను చేయడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.అనంతరం సభ్యురాలికి పథకం యొక్క అర్హత పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాజశేఖర్,సీనియర్ నాయకులు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్, మాజీ జడ్పిటిసి నాగభూషణ్ నాయుడు,మాజీ ఎంపీపీ మాబు సాబ్, నాయకులు అశ్వత్ నాయుడు అంజినప్ప నాగిరెడ్డి,నరసింహులు,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భవానీ ద్వీపాన్ని అభివృద్ధి చేస్తాం ఎమ్మెల్యే సుజనా చౌదరి



(శుభోదయం న్యూస్) : పర్యాటక ప్రదేశమైన భవాని ద్వీపాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తానని పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) అన్నారు. ఆదివారం ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి భవాని పురంలోని భవాని ద్వీపాన్ని(ఐలాండ్) సందర్శించారు. భవానీ ద్వీపాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏపీ టూరిజం అధికారులు, సిబ్బందితో భవానీ ద్వీప సమస్యల గురించి ఆరా తీశారు. అక్కడికి వచ్చిన పర్యాటకులతో ముచ్చటించి సలహాలు సూచనలను తీసుకున్నారు. భవాని ద్వీపాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని ఏపీ టూరిజం డివిజనల్ మేనేజర్ పి ఎన్ కె కృష్ణచైతన్య ను ఎమ్మెల్యే సుజనా కోరారు. అనేక అవకాశాలు వనరులు ఉన్నప్పటికీ గత వైసిపి ప్రభుత్వం పర్యాటక ప్రాంతమైన భవాని ద్వీప అభివృద్ధిని విస్మరించిందని అన్నారు. ఇంద్రకీలాద్రిని ఆధ్యాత్మిక క్షేత్రంగా మార్చడంతో పాటు భవానీ ద్వీపాన్ని అభివృద్ధి చేసి పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో బెర్మ్ పార్క్ యూనిట్ మేనేజర్ శ్రీనివాసరావు, సుధీర్, రవీంద్ర, నాయకులు బొమ్మసాని సుబ్బారావు.అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెస్ బెగ్, పైలా సోమీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు



# తెలుగు భాషా, సంస్కృతిని కాపాడుకోవాలి

### ఏపీలో పెట్టుబడులు పెట్టే వారికి ఇతోధిక ప్రోత్సాహం

### -మహారాష్ట్ర థానే లో ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ తెలుగు సభలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): అమ్మలాంటి మాతృ భాష తెలుగు యొక్క ఔనత్యాన్ని భావితరాలకు తెలియచేయాలనే సంకల్పంతో థానేలో వున్న తెలుగువారంతా కలిసి తెలుగు మహాసభ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మనం అనేది ఎక్కడ ఉన్నా తెలుగు భాషా, సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో థానే నగరంలోని డాక్టర్ కాశీనాథ్ ఘనేకర్ ఏసీ ఆడిటోరియంలో తెలుగు మహాసభను అంగరంగ వైభవంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కందుల దుర్గేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి ఉద్యోగ, వ్యాపార, పరిశ్రమల ఏర్పాటు కోసం మహారాష్ట్రకు వలస వెళ్లిన తెలుగువారు ప్రతి ఏటా ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ తరపున తెలుగు మహాసభలు ఆనవాయితీగా నిర్వహించుకోవడం జరుగుతుంది. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా కవి, ప్రముఖ సాహిత్య వేత్త, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు పాల్గొన్నారు. తొలుత మంత్రి కందుల దుర్గేష్ కు, జొన్నవిత్తులకు మహారాష్ట్ర థానే తెలుగు అసోసియేషన్ చైర్మన్ రమణ, అధ్యక్షులు జగన్ బాబు, విద్యాసంస్థలు అధినేత ఎ.వి.గుప్తా, గురవరెడ్డి, సత్యమూర్తి తదితరులు పూర్ణకుంభంతో అఖండ స్వాగతం పలికారు. ముందుగా సభలో తెలుగుదనం ఉట్టిపడేలా కూచిపూడి, భరతనాట్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సంతోషంగా వుందన్నారు. అమ్మలాంటి మాతృ భాష తెలుగు భాష ను కాపాడుకునేందుకు, దాని ఔనత్యాన్ని భావితరాలకు తెలియజేసేందుకు ఇక్కడ తెలుగువారంతా కలిసి ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమని దుర్గేష్ అన్నారు. మనం ఎక్కడున్నా తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోకూడదన్నారు. మన భాష ఎంతో మధురమైనదని, దేశభాషలందు తెలుగు లెస్స అని పేర్కొన్నారు. అందరం కలిసి ఐకమత్యంగా ఆర్థికంగా ఎదగాలని, ఒకరినొకరు చేదోడు వాదోడుగా ఉండాలని మహారాష్ట్ర థానేలో తెలుగు ఫెడరేషన్ పెట్టుకోవడం , ప్రతి ఏటా తెలుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులను ఆహ్వానించి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం




ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మహారాష్ట్ర లోని థానే ప్రాంతంలో తెలుగు అసోసియేషన్ వారు అంతా కలిసి ఏర్పాటు చేసిన తెలుగు సభలో పాల్గొనడం తనకెంతో అభినందనీయం అన్నారు. మీరంతా వ్యాపార, ఉద్యోగ రీత్యా ఇక్కడికి వచ్చిన మనప్రాంతాన్ని మన సంస్కృతిని, మన భాషను మరిచిపోకుండా వాటి ఔనత్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేయడం చూస్తుంటే ఎంతో ఆనందం వేస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి తెలుగు సభల్లో పాల్గొనడం గొప్పకాదని, ఇలా ఇతర రాష్ట్రాల్లో తెలుగువారు తమ మాతృ భాషను కాపాడుకునేందుకు, అందులో ఉన్న మమకారాన్ని ఆస్వాదించేందుకు చేస్తున్న ఇలాంటి సభల్లో తాను పాల్గొనడం మహాభాగ్యంగా భావిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ తెలుగు భాషాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. తెలుగువారి కోసం ఎలాంటి సహకారం కావాల్సి వచ్చినా తమ కూటమి ప్రభుత్వం అందిస్తామని, ఏపీలో పెట్టుబడులు పెట్టే వారికి ఇతోధిక ప్రోత్సాహం అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సుదీర్ఘ కాలంపాటు తెలుగుప్రజల కోసం, తెలుగుభాషాభివృద్ధి కోసం ఇలాంటి సభలు నిర్వహించి కృషి చేస్తున్న తెలుగు అసోసియేషన్ నిర్వాహకులు పి.వీ. రమణ, గంజి జగన్ బాబుకు మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలపడమే కాకుండా తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదనం ఉట్టిపడేలా తెలుగువాడి నాడి నలుదిశలా సాటిచెపుతున్న ప్రముఖ సాహిత్యవేత్త జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు సభలో మాట్లాడారు. సభకు పెద్ద సంఖ్యలో తెలుగువారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పడినతెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ %ు% ఇండస్ట్రీ బ్యానర్ ను మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ను, జొన్నవిత్తులను ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ మహారాష్ట్ర నిర్వాకులు ఘనంగా సత్కరించారు.

# ఆర్థిక పరిపుష్టి వనరుగా బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

### -కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) :స్వయం సహాయక సంఘాల మహిళలకు సుస్థిర మైన జీవనోపాధులు కల్పించి ప్రతీ కుటుంబానికి సంవత్సరానికి లక్ష రూపాయలు పైన మిగులు ఆదాయం కల్పించాలనే ఉద్దేశ్యంతో దీన్ దయాళ్ అంత్యోదయ యోజన "పి ఎమ్ లఖ్-పతిదిదీ" కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.ఆదివారం స్థానిక కలెక్టరేట్ లో జరిగిన లఖ్ - పతిదిదీ సన్మాన్ కింద తూర్పు గోదావరి జిల్లాలోని 517 స్వయం సహాయక సంఘాల మహిళలకు ఒకొక్క గ్రూప్ కు లక్ష రూపాయల చొప్పున 57 కోట్ల 15 లక్షలు చెక్కును అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తో కలిసి కలెక్టర్ చెక్కును పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ స్థిరమైన జీవనోపాధి పద్ధతులను పాటించడం ద్వారా మెరుగైన జీవన ప్రమాణాలు ద్వారా ఆర్థిక స్థిరత్వం సాధించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. ఆ దిశలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ, వ్యవసాయేతర లేదా సేవా రంగాల్లో ఈ మొత్తాన్ని పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక లక్ష్యం గా ఆర్థిక పరిపుష్టి దిశగా అడుగులు వేయాలని పిలుపు నిచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలకి పని చేయగల సత్తా ఉందని , నూతన ఆవిష్కరణ లు దిశగా అడుగులు వేసే గ్రూపులను గుర్తించి వారిని మరింత ప్రోత్సహం అందించే క్రమంలో ఎంపిక ప్రక్రియ చేపట్టడం జరుగుతొందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి స్వయంగా మధ్యప్రదేశ్ లోని జల్గావ్ గ్రామంకు వొచ్చి మహిళాలను అభినందిం చడం ద్వారా మరింత మందికి స్ఫూర్తి నిచ్చే కార్యక్రమం ఈ రోజు నిర్వహించడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘాల ఏర్పాటు దిశలో ఆయా సభ్యుల పెట్టుబడి నిధి మేరకు బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావడం జరిగిందని పేర్కొన్నారు. నేడు దేశానికి ఆదర్శంగా రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలు నిలవడం జరిగిందన్నారు. తూర్పు గోదావరి, కర్నూల్, అనంతపురం జిల్లాల్లో మహా సమాఖ్య ఏర్పడి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. క్లింటన్, బిల్ గేట్స్, అంగసాన్ సూకీ వంటి ఎందరో ప్రపంచస్థాయి నాయకుల గుర్తింపు కలిగిన మన సంఘాల మహిళలు నిలవడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘాల తీసుకున్న రుణాలను జీవనోపాధి పద్ధతులను పాటించడం ద్వారా మరింత ఆర్థిక పరిపుష్టి సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఆమేరకు దిన దిన అభివృద్ధి చెంది నేడు 20 లక్షలు రుణం పొందేందుకు అర్హత సాధించడం జరిగిందన్నారు. ఆ మొత్తం లో అద్భుతాలు సృష్టించడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఆమేరకు ఆర్థిక, సామాజిక సాధికారిత సాధించేందుకు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ దశాబ్దపు ప్రేరణ కలిగించే వ్యక్తుల్లో మన రాష్ట్రానికి చెందిన స్వయం సహాయక సంఘాల ఉండడం మనందరికీ గర్వకారణం అన్నారు.అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, పేద వర్గాలకు చెందిన కుటుంబాలు ఆర్థిక స్థిరత్వం కోసం స్వయం సహాయక సంఘాల మహిళలను గుర్తించి వారిని లఖ్ పతిదీదీ కార్యక్రమం కింద ఎంపిక చేయడం జరిగిందన్నారు. మహారాష్ట్ర లో జరిగిన కార్యక్రమంలో లఖ్ పతి దీదీ సన్మన్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి పాల్గొనడం జరిగిందన్నారు. లఖ్ పతిదీదీ కార్యక్రమం కింద 517 స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు బ్యాంకు రుణాలు కింద 57 కోట్ల 15 లక్షలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. వీటిని మీ ఆలోచనలకు అనుగుణంగా పెట్టుబడి పెట్టాలని కోరారు . ఆయా ఉత్పత్తులను మార్కెటింగు, నైపుణ్యం పెంపొందించే దిశగా ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఆర్థికంగా బలోపేతం చేయడానికి అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. లఖ్-పతిదిదీ సన్మాన్ కార్యక్రమం కింద తూర్పు గోదావరి జిల్లాలో 100 రోజుల ప్రణాళిక కింద 3330 గ్రూపుల లక్ష్యం కాగా 4475 (134%) గ్రూపులను గుర్తించినట్లు తెలిపారు. కనీసం ఎస్ హెచ్ జి సంఘం పెట్టుబడి నిధి కింద రెండు సంవత్సరాలు నిండిన వారు అర్హులుగా పిడి మూర్తి పేర్కొన్నారు. శాసన సభ్యులు, కలెక్టర్ చేతుల మీదుగా మహిళా సభ్యులు సన్మాన్ ధ్రువపత్రాలు అందుకున్నారు. లఖ్-పతిదిదీ సన్మాన్ కింద మండలాలు వారీగా లబ్దిదారులు: కడియం 31, రాజమండ్రి రూరల్ 23, నిడదవోలు 27 , ఉండ్రాజవరం 24 , పెరవలి 29 , కోరుకొండ 27 , సీతానగరం 26 , రాజానగరం 29 , కొవ్వూరు 23 , తాళ్లపూడి 22 , చాగల్లు 25 , రంగంపేట 31 , బిక్కవోలు 32 , అనపర్తి 31 , దేవరపల్లి 35 , నల్లజర్ల 33 , గోపాలపురం 33 , గోకవరం 36ఈ కార్యక్రమంలో డీ ఆర్ డి ఎ పిడి ఎన్ వివిఎస్ మూర్తి, ఎల్ డి ఎమ్ డివి ( పసాద్, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.



### ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు

# బీపీ మండల్ కు ఘన నివాళి




బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) ఆగస్టు 25 : సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ గా పిలవబడే బిందె. శ్వర ప్రసాద్ మండల్ జయంతి సందర్భంగా మేధ కాలేజ్ ప్రాంగణంలో మండల్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని సభ్యులు ప్రతిన పూనుట జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు మద్దిబోయిన తాతయ్య కాండ్రు శరత్ కుమార్ ,మోర్ల చిన వెంకటేశ్వరావు,న్యాయవాది అంగల కుదురు నటరాజన్ మారం రవికుమార్ ధూళిపూడి బసవయ్య గండికోట వెంకటరావు బోయిన సూరిబాబు కొండా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్



టేక్మాల్, (శుభోదయం న్యూస్):టేక్మాల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు ? 19,92,500/- విలువ గల 66 చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ మంత్రి దామోదర రాజనరసింహ పేద ప్రజల కోసం సీఎం సహాయనిధి నుండి సహాయం అందించడం జరిగిందని తెలిపారు, లబ్ధిదారులు మంత్రి దామోదర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సుబేదార్ మాన్ కిషన్, టేక్మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్,సుధాకర్ సార్, వై సత్యనారాయణ, నరసింహారెడ్డి, నారాయణ సార్,విష్ణువర్ధన్ రెడ్డి, ఆసిలి సాగర్, రామగల్ల అంజయ్య, మహేష్ రెడ్డి, సోలాపురం రాజు, అవినాష్ ,చిన్న మల్లేశం, తుకారం సార్, అడివయ్య,సాయిబాబా, లక్ష్మీనారాయణ, పులి రవి, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త అతి కారి దినేష్



సిద్ధవటం, (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రమైన సిద్దవటం గ్రామపంచాయతీలో వెలిసిన గ్రామదేవత గంగమ్మ అమ్మవారికి ఆదివారం సకాలంలో వర్షాలు పడాలని అమ్మవారి విగ్రహానికి101 బిందెలు నీళ్లు పోసి అమ్మవారికి పసుపు కుంకుమతో అలంకరించి తమ మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు దినేష్ మాట్లాడుతూ వర్షాలు సకాలంలో పడాలని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశామని అమ్మవారి కృపతో ప్రతి రైతు పంట సిరి సంపదలతో పండాలని ఆయన అన్నారు మా ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రాబోయే రోజుల్లో ప్రతి రైతుకు మేలు చేసే విధంగా నదులు అనుసంధానం అవుతున్నాయని మా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిత్యం ప్రజల కోసమే పనిచేస్తున్నారని గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా రాష్ట్రంలో ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు జరగడం అభివృద్ధికి తొలిమెట్టు అని ఆయన అన్నారు వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులకు ఎలాంటి గౌరవం లేదని ఆయన అన్నారు గ్రామ దేవత అమ్మవారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు పడి ప్రతి రైతు బాగుపడాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య మొడెం నాగరాజా ఆకుల వీధి రైతులు ఆవుల సుధా,నాగేంద్ర ఆవుల రాజా పసుపులేటి కళ్యాణ్ కొట్టే రాజేష్ మహబూబ్ బాషా( బాబి) అక్కిశెట్టి నాగరాజా తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధవటం మండల ఎస్సైని ఘనంగా సత్కరించిన తెలుగుదేశం పార్టీ నేతలు




సిద్ధవటం(శుభోదయం న్యూస్ ): పెద్దవటం మండల ఎస్సైగా నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన మండల ఎస్సై చిరంజీవికి ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో సిద్ధవటం మండల టిడిపి నేతలు ఆయనకు ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం సమర్పించారు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ మా మండలంలో అందరూ ఐక్యతగా ఉంటామని శాంతి భద్రతలకు ఎటువంటి సమస్య లేదని మండలంలో ఏ సమస్యను కూడా మేమందరం కూడా సహకరిస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి సింగిల్ విండో మాజీ డైరెక్టర్ బాలిరెడ్డి సర్పంచ్ ప్రతినిధి మల్లు విజయ భాస్కర్ రెడ్డి పిచ్చిరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలువురు నేతలను ఘనంగా సత్కరించిన సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి



సిద్ధవటం,(శుభోదయం న్యూస్ ):సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన ప్రత్యేక విందు కార్యక్రమంలో కూటమినేతలు సందడి చేశారు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు ఇదే ఐక్యతతో ఉంటే మండలంలో రాబోయే స్థానిక ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో తిరుగులేని మెజార్టీగా అన్ని సీట్లు గెలుపొందే అవకాశం ఉందని పలువురు అభిప్రాయ వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిన గ్రామసభలు అన్ని గ్రామపంచాయతీలో ఒక పండుగ వాతావరణం లో జరిగాయని గ్రామాల్లో సర్పంచులకు ఈ ప్రభుత్వంలో ప్రాధాన్యత వచ్చిందని పలువురు మాజీ సర్పంచులు వ్యక్తం చేశారు కూటమి ప్రభుత్వంలో జనసేన తెదేపా బీజేపీ పార్టీల ఐక్యత మండల పరిధిలో అందరూ ఏకతాటిపైకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రతి గడపగడప తిరగాలని కార్యకర్తలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి సిద్ధవటం ఒంటిమిట్ట కూటమి నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన పెంపొందించాలి

### విద్యార్థులు శాస్త్రవేత్తలుగా మారేందుకు ప్రోత్సాహం అందిస్తాం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్



స్టేట్ బ్యూరోబీ(శుభోదయం న్యూస్ ):అంతరిక్ష పరిశోధన ఫలాలను సక్రమంగా వినియోగించుకుంటే దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించడం అవసరమన్నారు. శాస్త్రవేత్తలుగా మారేందుకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆదివారం సాయంత్రం రష్యాకు చెందిన వ్యోమగామి శ్రీ సెర్గి కోర్సకొవ్, స్పేస్ కిడ్జ్ ఇండియా సంస్థ ప్రతినిధులు శ్రీ పవన్ కళ్యాణ్ తో సమావేశమయ్యారు. హైదరాబాద్ లోని ఉప ముఖ్యమంత్రివారి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో వాళ్లు చేసిన పరిశోధనలు, తయారు చేసిన శాటిలైట్ల గురించి వివరించారు. ఇటీవల తయారు చేసినా అతి చిన్న శాటిలైట్ డిస్ప్లయర్ ను చూపించి దాని పనితనాన్ని వివరించారు. స్పేస్ పార్క్ ఏర్పాటు చేయాలి అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులకు ఆసక్తి పెంచాలంటే రాష్ట్రంలో స్పేస్ పార్క్ ఏర్పాటు చేయాలని స్పేస్ కిడ్జి ఇండియా వ్యవస్థాపకురాలు, సీఈవో డా. శ్రీమతి కేశన్ కోరారు. స్పేస్ పార్క్ నాసా లో మాత్రమే ఉందని, మన దేశంలో ఎక్కడా లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు అంతరిక్ష రంగంపై మరింత అవగాహన పెంచవచ్చని అన్నారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు సానుకూలంగా స్పందించారు.

### రష్యా వ్యోమగామికి సత్కారం:

ఈ సందర్భంగా వ్యోమగామి శ్రీ సెర్గి కోర్సకొవ్ ను శ్రీ పవన్ కళ్యాణ్ సత్కరించారు. చంద్రయాన్ -3 రాకెట్ నమూనాను బహుకరించారు. శ్రీ సెర్గి ఆరు నెలలపాటు అంతరిక్షంలో ఉన్నారు. అక్కడి విశేషాలను, అంత కాలం ఏ విధంగా ఉండగలిగారు, అక్కడ పరిశోధించిన అంశాల గురించి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆసక్తిగా తెలుసుకున్నారు. ఆయన కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన రష్యన్ వంటకాలను రుచి చూపించారు. ఈ సమావేశంలో స్పేస్ కిడ్జ ఇండియా ప్రతినిధులు సభ్యులు శ్రీ యజ్ఞసాయి, శ్రీ ఎస్.బి. అర్జునర్, శ్రీమతి సాయి తన్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు బైక్ ఢీ



సిద్ధవటం,(శుభోదయం న్యూస్ ):సిద్దోటం ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపంలో రోడ్డు ప్రమాదం ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ఇద్దరు వ్యక్తులకు గాయాలు. గాయపడ్డ ఇద్దరు వ్యక్తులు బద్వేల్ టౌన్ బోయిన పల్లికు చెందినవారు కాల్ ప్యా చరింగ్ పడిపోయిన వ్యక్తి శ్రీనివాసులు గాయపడిన వ్యక్తి గోపయ్య వీరిని చికిత్స నిమిత్తం 108 లో కడప రిమ్స్ కు తరలించారు.



## ఒంగోలు డి.ఎస్.పి కి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు!




టంగుటూరు(శుభోదయం న్యూస్ ): ఒంగోలు డి. ఎస్.పి గా నూతన బాధ్యతలు చేపట్టిన రాయపాటి శ్రీనివాసులును, టంగుటూరు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు శాలువ పుష్పగుచ్ఛాలతో వారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ సర్పంచ్ బెల్లం. జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ.చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు కామని. విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ. వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వాటర్ ప్లాంట్ ప్రారంభం



ఒంగోలు, (శుభోదయం న్యూస్ ):సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయుడు గుత్తా వెంకటకృష్ణ ఆర్థిక సహకారంతో వారి తల్లిదండ్రులు గుత్తా మోతిలాల్ నెహ్రూ ఆండాళమ్మ గార్ల చే ఒంగోలు మాత శిశు వైద్యశాల నందు నిర్మించిన శుద్ధ జల కేంద్రం (వాటర్ ప్లాంట్) ప్రవాస భారతీయుడు గుత్తా వెంకటకృష్ణ- మండవ మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమం సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ బాషా- షహనాజ్ దంపతుల ఆధ్వర్యంలోజరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ట్రస్ట్ గౌరవ సభ్యులు మండవ సుబ్బారావు అధ్యక్షత వహించారు. ప్రవాస భారతీయుడు గుత్తా వెంకటకృష్ణ మాట్లాడుతూ ఒంగోలు మాతా శిశు వైద్యశాలలో వచ్చు రోగులకు శుద్ధి చేసిన మంచినీరు అందించేందుకు ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని సూర్య శ్రీ ట్రస్ట్ వారు చేసే సేవా కార్యక్రమాలు తెలుసుకొని మా వంతుగా సహకారం అందించామని ఎంతోమంది పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా ఉంటున్నామని తెలిపారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ మాతా శిశు వైద్యశాలకు ఏ అవసరం వచ్చినా మేము తప్పక సహకారం అందిస్తామని తెలిపారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ సూర్యశ్రీ ట్రస్టు ప్రతిరోజు ప్రతి నిత్యం సేవా కార్యక్రమాల్లో జిల్లాలో ముందుందని ప్రభుత్వ మాతా శిశు వైద్యశాలకు వచ్చు రోగులు తాగటానికి శుద్ధి చేసిన మంచినీరు అందించి రోగాలు పాలు కాకుండా మానవత్వంతో శుద్ధ జల కేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు మహిళా హక్కుల కమిషన్ మాజీ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి మాట్లాడుతూ ఈ వైద్యశాలకు ప్రవాస భారతీయులు గుత్తా వెంకటకృష్ణ 3 లక్షల ఖర్చుతో శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మాతా శిశు వైద్యశాల సూపరిడెంట్ డాక్టర్ డి జే. సంధ్య మాట్లాడుతూ పేద గర్భిణీ స్త్రీలు హాస్పిటల్కు కాన్పుల్ నిమిత్తం వస్తారని తల్లి పిల్లలకు సురక్షితమైన మంచినీరు ఏర్పాటుకు శుద్ధ జల కేంద్రం నిర్మించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఆసుపత్రి లోని రోగులకు పండ్లు కాయలు బ్రెడ్డు నిర్వాహకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెంపూడి సుజాత ఒంగోలు నగరపాలక సంస్థ డిప్యూటీ మాజీ కమిషనర్ ఆంజనేయులు జనసేవ శ్రీనివాసరావు బొమ్మరిల్లు రాజ్యలక్ష్మి దుగ్గినేని వెంకట్రావు కాట్రగడ్డ రఘు. కొసూరి శ్రీ దేవి. దివ్య ట్రస్ట్ గౌరవ సభ్యులు బొడ్డపాటివెంకట్ మేడిశెట్టి సుబ్బారావు నేరెళ్ల శ్రీనివాసరావు గొల్లపూడి రవి చిక్కాల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# మాజీ ఎమ్మెల్యే డేవిడ్ రాజు మృతి



యర్రగొండపాలెం మండలం,(శుభోదయం న్యూస్ ):యర్రగొండపాలెం మాజీ శాసనసభ్యులు శ్రీ పాలపర్తి డేవిడ్ రాజు ఈరోజు అనగా ఆగస్టు 25 సాయంత్రం ఏడు గంటలకు హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.

## బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా బోడకుంట సుభాష్ నియామకం



రామగుండం,(శుభోదయం న్యూస్ ):తెలంగాణ రాష్ట్ర బీజేపీ అనుబంధ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రామగుండం నియోజకవర్గం కు చెందిన బోడకుంట సుభాష్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాల మీద అలుపెరగని పోరాటం చేసి, నీతి నిజాయితీ తో బీజేపీ పార్టీ నీ బలోపేతం చేయాలని అన్నారు.సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నా మీద నమ్మకం తో అప్పచెప్పిన బాధ్యత ను సమర్థవంతంగా నిర్వహిస్తానని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని అన్నారు నా నియామకానికి కృషి చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, బండి సంజయ్ కుమార్, ఈటెల రాజేందర్ , బీజేపీ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి,రామగుండం నియోజక వర్గ బీజేపీ ఇన్చార్జి కందుల సంధ్యా రాణి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్సీపీ పార్టీలో యువకుల చేరిక




గోదావరి(శుభోదయం న్యూస్ ): స్)గోదావరిఖని పట్టణంలోని ఎన్సీపీ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు ఆధ్వర్యంలో రామగుండం కార్పోరేషన్ 46వ డివిజన్ కాకతీయ నగర్ కు చెందిన యువ నాయకులు మొలుగూరి మహేష్ ఎన్సీపీ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ముఖ్య అతిథిగా హాజరై మొగులూరి మహేష్, తన అనుచరులకు ఎన్సీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన కల యువకులకు ఎన్సీపీ పార్టీ ఆహ్వానం పలుకుతుందని, భవిష్యత్తులో మంచి పదవులు లభిస్తాయని, యువనాయకులకు కార్పోరేషన్ ఎన్నికలలో కార్పోరేటర్లుగా పోటీ చేయడానికి అవకాశాలు లభిస్తాయని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, ముజాహిద్ లు పాల్గొనగా, కాకతీయ నగర్ కు చెందిన యువ నాయకులు మొలుగూరి మహేష్, జిల్లాల అక్షయ్, ఒంటేరు మనోజ్, ఆరెపల్లి కౌషిక్, యండి.యూసుఫ్, ఇసకపల్లి వస్తిత్, ఆరెపల్లి రమేష్, దుర్గం సంజయ్ తదితరులు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో జూమ్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



రామగుండం, (శుభోదయం న్యూస్ ):: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో జూమ్ మీటింగ్ లో(కాన్ఫరెన్స్లో )పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, రామగుండం ఆర్ జి వన్, టూ జి ఎం లు లలిత్ కుమార్, సూర్యనారాయణ, మునిసిపల్ వివిధ శాఖల అధికారులు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రోడ్స్ , లైటింగ్, డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, మున్సిపల్ అధికారులు టెండర్ అయినా వర్కులను కాంట్రాక్టర్స్ తో త్వరితగతన పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. ముస్లిం మైనార్టీ సంబంధించిన కవరేస్తాన్ విషయంలో పెండింగ్ పనులు పూర్తి చేయాలి, సింగరేణి ఏరియా పలు కాలనీలలో చిత్తచెదారం లేకుండా క్లీన్ గా ఉంచాలని, డబుల్ బెడ్ రూమ్ కు అర్హుల అయిన వారి జాబితా సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లారీల ఓవర్ స్పీడ్... భయాందోళనలో ప్రజలు



వెంకటాపురం, (శుభోదయం న్యూస్ ): ములుగు జిల్లా నుగురు వెంకటాపురం మండలంలో సురవేడు గ్రామంలో రెండు ఇసుక ర్యాంపులు అక్కడక్కడే ఉండడం వలన ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా రోడ్డుపైన లారీలను పార్కింగ్ చేయడం వలన అధిక లోడు లారీలు ఓవర్ స్పీడ్ తో వస్తున్నావంటే లారీలను చూసి ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రోడ్డుపైన ఉన్న లారీల వలన ద్విచక్ర వాహనదారులు మరియు బస్సులో ఆటోలు కాలినడకన వెళ్లే వారికి అంతరాయం కలుగుతున్న నాన్న ఇబ్బందులు పడుతూ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని ఏ టైం లో ఏం జరుగుతుందో అని ప్రజలు భయం వలన చెందుతున్నారు అతికలోడు లతో వెళ్లడం వలన తొక్కులుగా గుం గుంతలుగా ఏర్పడి నిత్యం యాక్సిడెంట్ జరుగుతు ప్రమాదాలకు గురవుతున్నారు పలుసార్లు రేజింగ్ కాంట్రాక్టర్లకు చెప్పినప్పటికీ వారు ఈ విషయాన్ని పట్టించుకోవడం పోవడం వలన ఆవేదం వ్యక్తం చేస్తున్నారు కావున సంబంధిత అధికారులు ఈ ఇసుక ర్యాంపులు రేంపులు చర్య తీసుకుని ప్రజలు ప్రమాదాల నుండి ప్రాణాలను కాపాడాలని వేడుకుంటున్నారు.

## పెద్దపల్లి మున్సిపల్ 18 వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్)ఆగస్టు: 25 - పెద్దపల్లి మున్సిపల్ 18 వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ జన్మదిన వేడుకలు పెద్దపల్లి జండా చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు తన అభిమాను లు పూలమాల శాలువాలతో సన్మానించారు కొలిపాక శ్రీనివాస్ తన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు మరియు స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలందరూ కూడా నా జన్మదిన వేడుకలో పాల్గొని సంబరాలు చేసుకున్న ప్రతి ఒక్కరికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో పెద్ద పల్లి లో బీసీ జెండా ఎగురవేయాలని బహు జనులందరూ కూడా ఏకం కావాలని బహుజన అందరికి నేను అండగా ఉంటానని కొలిపాక శ్రీనివాస్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ ది లేక్స్ కార్యక్రమంలో పాల్గొన్న సీబీఐటి




హైదరాబాద్,(శుభోదయం న్యూస్ ):ఈరోజు గండిపేట వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన "సరస్సులను రక్షించండి" కార్యక్రమంలో సీబీఐటీ సిబ్బంది, విద్యార్థులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి హైదరాబాద్‌ను, సరస్సులను కాపాడుకునేందుకు అన్ని విధాలుగా హైడ్రాకు మద్దతిస్తున్నామని తెలిపారు. సరస్సులు జీవనాన్ని నిలబెట్టడానికి, జీవవైవిధ్యానికి తోడ్పడటానికి, వాతావరణాన్ని క్రమబద్ధీకరించడానికి మరియు మానవ సమాజాలకు అవసరమైన వనరులను అందించడంలో అంతర్భాగమని




విద్యార్థులు చెప్పారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి మరియు భవిష్యత్ తరాల శ్రేయస్సును నిర్ధారించడానికి వాటి సంరక్షణ చాలా ముఖ్యమైనది. సరస్సులు వాటి పరిసర పరిసరాలలో పర్యావరణ




సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడతాయి. సరస్సులు సహజ రిజర్వాయర్‌లుగా పనిచేస్తాయి, వాటర్‌షెడ్‌లో నీటి ప్రవాహాన్ని నియంత్రిస్తాయి. భూగర్భజలాల రీఛార్జ్‌లో మరియు అధిక వర్షపు నీటిని పీల్చుకోవడం ద్వారా వరదలను నియంత్రించడంలో ఇవి సహాయపడతాయి. స్వచ్ఛమైన సరస్సుల ఆశను తిరిగి తీసుకువచ్చినందుకు హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిద్దిపేటలో భద్రాచల ముత్యాల తలంబ్రాల పంపిణి రామకోటి రామరాజు సేవలకు గాను ఘన సన్మానం



సిద్దిపేట,(శుభోదయం న్యూస్ ):గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ సేవలను గుర్తించి భద్రాచల దేవస్థానం 100కిలోల ముత్యాల తలంబ్రాలను అందజేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది భక్తులకు పంపిణి చేస్తున్నారు. ఆదివారం నాడు సిద్దిపేట లోని మార్కండేయ స్వామి



దేవాలయంలో తలంబ్రాల విశిష్టత తెలియజేసి భక్తులకు అందజేశారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల సీతారాముల కల్యాణాని సిద్దిపేట చుట్టూ ప్రక్కల గ్రామాలనుండి వేలాది భక్తులు గోటి తలంబ్రాలలో వడ్లను ఓలిచి అందించారు. అందుకే వీరికి కల్యాణ అనంతరం ముత్యాల తలంబ్రాలు ఈరోజ భక్తులకు అందించామని తెలిపారు.భక్తులు మాట్లాడుతూ మా గ్రామానికి ముత్యాల తలంబ్రాలు తీసుకురావడం రామకోటి రామరాజు రామసేవ అమోగమని భక్తబృందం వాళ్ళు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామభక్త సేవా బృందం సభ్యులు బచ్చు లక్ష్మణ్, బైరి మురళి, అయిత శ్రీకాంత్, కాసోజు శ్రీనివాస్, కరోళ్ల చిరంజీవి, తంగళ్లపల్లి నరేష్, అర్చకులు మలిపెద్ది నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మినీ స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూం(శుభోదయం న్యూస్ ): సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీ లో గల మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న ఖేలోఇండియా ఖో ఖో శిబిరాన్ని ఈరోజు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సందర్శించారు ఈ సందర్భంగా క్రీడాకారులకు టీ షర్టులు క్రీడా సామాగ్రిని అందజేశారు ఈ కార్యక్రమంలో విజయ రమణారావు ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు నాలుగు దశాబ్దాలుగా సుల్తానాబాద్ పట్టణం క్రీడలకు పుట్టినిల్లుగా విరజిల్లుతోందని అన్నారు ఎంతోమంది క్రీడాకారులు జిల్లా రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగి సుల్తానాబాద్ పేరును దశ దిశల ఖ్యాతి ని పెంచారని గుర్తు చేశారు ఇదే పరంపర కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు మినీ స్టేడియం ఫంక్షనింగ్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు స్టేడియం అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని తాత్కాలిక మరమ్మతుల కోసం రూ.3 లక్షల వరకు నిధులు కేటాయించడం జరుగుతుందని క్రీడాకారుల హర్షద్వానాల మధ్య ఆయన ప్రకటించారు స్వయంగా ఫుట్బాల్ క్రీడాకారుడు అయిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో క్రీడారంగం అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు ఆసియా కామన్వెల్ గేమ్స్ లో తెలంగాణ సత్తా చాటేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు గత ప్రభుత్వం క్రీడారంగాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు క్రీడాకారులు గ్రామీణ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు డి వై ఎస్ ఓ సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం. రవీందర్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు అనంతరం ఖో ఖో ఆటను తిలకించి క్రీడాకారులను చిన్నారులను అభినందించారు.

## : వెంకటేశ్వర స్వామి ఆలయంలో 26 నుంచి మహా సంప్రోక్షణ

-సంప్రోక్షణ కు భారీ ఏర్పాట్లు



కోనసీమ జిల్లా (ఆలమూరు), శుభోదయం న్యూస్ : ఆలమూరు మండలం గుమ్మిలేరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 26 నుంచి 28 వరకు మహా సంప్రోక్షణ నిర్వహించేందుకు ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేశారు. నాలుగు దశాబ్దాల క్రితం రెడ్డి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయం ఇటీవల పునర్నిర్మాణ కార్యక్రమం చేపట్టారు. రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తికావడంతో స్వామివారికి మహా సంప్రోక్షణ కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా ఈనెల 26 27 28 తేదీలలో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించి మహా సంప్రోక్షణ వేద పండితుల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి గుమ్మిలేరు గ్రామానికి చెందిన వంక వీర వెంకట సత్యనారాయణ మూర్తి దంపతులచే పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈనెల 28న సంప్రోక్షణ అనంతరం స్వామివారికి కల్యాణోత్సవం తదుపరి భారీ అన్న సమారాధన నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. గుమ్మలేరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహా సంప్రోక్షణ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కమిటీ సభ్యులు కోరారు.

## రేగొండ ఎస్సై ఎన్ సందీప్ కుమార్ చేతుల మీదుగా వాలీబాల్ కిట్లు పంపిణీ...




రేగొండ, (శుభోదయం న్యూస్ ): రేగొండ మండలంలో దుంపిల్లపల్లి గ్రామంలోయువత క్రీడారంగంలో ముందుండాలని అదేవిధంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని దేశ భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉందని సరైన మార్గంలో నడుచుకోవాలని రేగొండ ఎస్సై ఎన్ సందీప్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు రేగొండ మండలం దుంపిల్ల పల్లె గ్రామంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బోల్ల రామ్ ఆధ్వర్యంలో ఎన్ సందీప్ కుమార్ గారి చేతుల మీదుగా యువతకు వాలీబాల్ కిట్ అందజేయడం జరిగింది అదేవిధంగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బోల్ల రామ్ మాట్లాడుతూ యువత సమస్యలు పరిష్కరిస్తానని ఇలాంటి సమస్యలు ఉన్న యువత చదువుకోవడం కోసం గాని కోచింగ్లకు వెళ్లడం కోసం గాని తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని యువతకు తెలిపారు ఈ కార్యక్రమంలో బాగిర్తి పేట గ్రామ మాజీ సర్పంచ్ బొక్క భాస్కర్ ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కమిటీ సభ్యులు వినయ్ కుమార్ బండి తిరుపతి మహేందర్ గోపు వినయ్ పోగు శీను తదితరులు పాల్గొన్నారు.

# నేడే శ్రీకృష్ణాష్టమి



తనకల్లు(శుభోదయం న్యూస్ ): ఈరోజుశ్రీకృష్ణుని జన్మదినం. హిందూ ఇతిహాసాలలో శ్రీమహా విష్ణువు ఎనిమిదవ అవతారం. కృష్ణ జన్మాష్టమిని కృష్ణాష్టమి, జన్మాష్టమి, గోకులాష్టమి లేదా అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారు. శ్రీకృష్ణుడు దేవకి ఎనిమిదో గర్భంగా శ్రావణమాసము కృష్ణ పక్షం అష్టమి తిథి రోజు కంసుడి చెరసాలలో జన్మించాడు. చాంద్రమాన పంచాగం ప్రకారం శ్రావణ బహుళ అష్టమి తిథి. ఇదే రోజు రోహిణి నక్షత్రం కొద్ది సేపు చంద్రాయుక్తమై ఉంటుంది. కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారు. ఊయల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహమును పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడతారు. పుర వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు. అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళు' అని పిలుస్తారు. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పింది. కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించింది. దుష్టశిక్షణ శిష్టరక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారు కృష్ణభగవానుడు. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన. మహా భాగవతం కథలను విన్నా, దృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి. ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు. వివిధ రూపాల్లో, సంప్రదాయాలతో భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి.

## మహిళలపై దాడులకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు




మంచిర్యాల కలెక్టరేట్, మహిళలపై దాడులకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చేస్తా మని ప్రగతి శీల మహిళ సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి అందె మంగ పేర్కొన్నారు.ఆదివారం మం చిర్యాలలోని మార్క్స్‌భవన్‌లో సంఘం 7వ మహాసభ లను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళల పై దాడులు, అత్యాచారాలు, గృహహింస పెరిగిపో తుందన్నారు. వీటి నివారణకు ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తీసుకురావాలన్నారు. శ్రామికశక్తిలో మహిళల భాగస్వామ్యం రోజురోజుకు తగ్గుతుందని, పలు రం గాల్లో పురుషులతో సమానంగా వేతనాలు పొందడం లేద న్నారు.ఆశా వర్కర్లుగా మధ్యాహ్న భోజనం కార్మికులు, అవుట్‌సోర్సింగ్, అంగన్‌వాడీ, కస్తూర్బా విద్యాలయాల్లో తది తర రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు కనీస వేతనాలు ఇవ్వ డం లేదన్నారు. మహిళ మల్లయోధుల మీద లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపీ బ్రిజ్ భూష న్‌పై కేసు నమోదు చేయడానికి దేశ వ్యాప్తంగా పోరాటాలు చేయాల్సి వచ్చింద న్నారు. ఇంత పోరా డినా మల్లయోధురాలు తనకు తానుగా పోటీల నుంచి విరమించుకున్నట్లు ప్రకటించుకునే స్థితికి వచ్చిందన్నారు. అలాగే ఈ నెల 9న నైట్ డ్యూటీలో ఉన్న ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం నిందితులను కఠినంగా శిక్షిం చాలన్నారు. మహిళలపై జరు గుతున్న దాడులను అరికట్టడా నికి ప్రభుత్వాలు ప్రత్యేక చట్టా లు, కఠినశిక్షలు తీసుకు రావా లన్నారు. సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్‌కుమార్, అరుణ, మంగ, శోభ, రాజకళ, అనిత, కృష్ణవేణి, మహేశ్వరి, పాల్గొన్నారు.

## జ్వరాలతో బాధపడుతున్నా పట్టించుకోరా



కోటపల్లి, ప్రజలు జ్వరాలతో బాధపడుతుంటే అధికారులు, ప్రజాప్రతి నిధులు పట్టించుకోరా అని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. ఆదివారం పార్టీ నాయకు లతో కలిసి మండలంలోని కొల్లూరు గ్రామాన్ని సందర్శించారు.గ్రామంలో పలు వురు జ్వరాలతో బాధపడుతుండగా వారితో మాట్లాడి బాధలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ కొన్ని రోజులుగా జ్వరాలతో ప్రజలు అల్లాడుతుంటే ప్రభుత్వం, అధికారులు ఏం చేస్తున్నారని, గ్రామంలోని పలు వురు కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులకు నాటు వైద్యం వాడు తున్నారన్నారు. ప్రభుత్వ వైద్యం అందకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం కొనుక్కోలేక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. వెంటనే గ్రామంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఒక రోజు మెడికల్ క్యాంపు నిర్వహించడం సరికాదని, వారి ఆరోగ్యం బాగుపడేంత వరకు మెడికల్ క్యాంపు నిర్వహించాలని, గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం ఉన్నందున బ్లీచింగ్ పౌడర్ చల్లించి, క్లోరినేషన్ చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బోడెంకి చందు, ఉమా రాణి, నాగజ్యోతి, సమ్మక్క, నగేష్, చంద్రన్న, మధు, సత్యం, రాజన్న, యామిని, బానయ్య, తిరుమల్ పాల్గొన్నారు.

# తగ్గుతున్న మోడీ బ్రాండ్ ఇమేజ్

- అదే బాటలో అమిత్, యోగి
- రాహుల్కు పెరుగుతున్న ప్రజాదరణ ఎన్నికలొస్తే కాంగ్రెస్ స్కోరు సెంచరీ దాటేస్తుంది
- ఓట్లూ పెరుగుతాయి
- హర్యానాలో ప్రభుత్వం కాంగ్రెస్దే : 'ఇండియా టుడే' మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే

## ప్రధానికి ప్రజాదరణ తగ్గుతోంది



ప్రధాని మోడీకి ప్రజాదరణ తగ్గిపోతోందని సర్వే తేల్చి చెప్పింది. ఆయన పనితీరు పట్ల ఇప్పటికీ మెజారిటీ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రజాదరణ మాత్రం క్రమేపీ తగ్గుతూ వస్తోంది. మోడీ పనితీరు బాగుందని 2020 ఆగస్టులో ఏకంగా 78 శాతం మంది అభిప్రాయపడ్డారు. అయితే నాలుగు సంవత్సరాలకే అది 59 శాతానికి పడిపోయింది. మోడీ పనితీరుపై 22 శాతం మంది పెదవి విరవడం గమనార్హం.

న్యూఢిల్లీ :లోక్సభ ఎన్నికల ఫలితాలు ప్రకటించి రెండు నెలలు దాటింది. ఈ ఫలితాలు ప్రతిపక్ష పార్టీలకు%ొ%ముఖ్యంగా కాంగ్రెస్కు ఊపిరి పోశాయి. ఎన్నికల అనంతరం జరిగిన మొదటి పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు అనేక అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఇరుకున పెట్టాయి. ప్రధాని నరేంద్ర మోడీ బ్రాండ్ ఇమేజ్ కూడా క్రమేపీ మసకబారుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికిప్పుడు దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరిగితే ఫలితాలు ఎలా ఉంటాయనే దానిపై 'ఇండియా టుడే' పత్రిక మూడ్ ఆఫ్ ది నేషన్ (ఎంఓటీఎన్) పేరిట తాజాగా సర్వే నిర్వహించింది. ఇండియా టుడే కోసం సీఓటర్ సంస్థ జూలై 15వ తేదీ నుండి ఈ నెల 10వ తేదీ వరకూ సర్వే నిర్వహించింది. లోక్సభలోని మొత్తం 543 నియోజకవర్గాల్లోని 40,591 మంది నుండి అభిప్రాయాలు సేకరించారు.

కాంగ్రెస్ ఓట్లు, సీట్లు పెరుగుతాయి

ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగితే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ బలంలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చునని సర్వే తెలిపింది. అయితే కాంగ్రెస్ స్కోరు మాత్రం సెంచరీ దాటుతుందని చెప్పింది. మోడీ 3.0 ప్రభుత్వం మూడో నెలలో అడుగు పెట్టిన నేపథ్యంలో జరిపిన సర్వే ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. ఎన్డీఏ బలం మరో ఆరు స్థానాలు పెరిగి 299కి చేరుతుంది. ప్రతిపక్ష ఇండియా కూటమి ఒక స్థానాన్ని కోల్పోయి 233 సీట్లు కైవసం చేసుకుంటుంది. పార్టీల వారీగా చూస్తే బీజేపీకి మరో నాలుగు స్థానాలు అదనంగా వస్తాయి. అంటే ఆ పార్టీ 244 సీట్లు గెలుచుకుంటుందన్న మాట. దాని ఓట్ల శాతం కూడా స్వల్పంగా పెరుగుతుంది. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఓట్ల శాతం 37.7 నుండి 36.56కి తగ్గింది. ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఆ పార్టీకి 38 శాతం ఓట్లు రావచ్చునని సర్వే అంచనా వేసింది. మొత్తంగా చూస్తే ఎన్డీఏకు 43.7 శాతం ఓట్లు రావచ్చు.

ఇక ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని గణనీయంగా పెంచుకుంటుందని ఎంఓటీఎన్ సర్వే చెబుతోంది. ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఆ పార్టీకి 106 స్థానాలు వస్తాయి. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్కు వచ్చింది కేవలం 44 సీట్లు మాత్రమే. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి 52 సీట్లు దక్కాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో 99 స్థానాలు లభించాయి. ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఆ పార్టీ ఓట్ల శాతం కూడా 21.2 నుండి 25.4కు పెరుగుతుందని సర్వే అంచనా.

మోడీ, రాహుల్ మధ్య తగ్గుతున్న అంతరం

తదుపరి ప్రధానిగా ఎవరికి ఓటేస్తారని అడిగిన ప్రశ్నకు ప్రజలు ఇచ్చిన సమాధానం ఆసక్తిని కలిగిస్తోంది. నరేంద్ర మోడీ, రాహుల్ గాంధీ మధ్య రేటింగ్ తగ్గడం విశేషం. మోడీ ప్రధానిగా ఉంటే మంచిదని 49 శాతం మంది చెబుతుంటే రాహుల్ ప్రజాదరణ 22.4 శాతానికి పెరిగింది. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిపిన సర్వేతో పోలిస్తే మోడీ ప్రజాదరణ ఆరు పాయింట్లు పడిపోగా రాహుల్కు ఎనిమిది పాయింట్లు పెరిగింది.

షా, యోగికి కూడా%ొ

%నరేంద్ర మోడీ తర్వాత బీజేపీ తదుపరి ప్రధాని అభ్యర్థిగా ఎవరు ముందుకు వస్తారని అడిగిన ప్రశ్నకు 25 శాతం మంది మోడీకే మద్దతు తెలిపారు. 19 శాతం మంది ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వైపు మొగ్గు చూపారు. రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ 13 శాతం ఓట్లతో తర్వాతి స్థానంలో నిలిచారు. అయితే గత సర్వేలతో పోలిస్తే హోం మంత్రి అమిత్ షా రేటింగ్ తగ్గింది. గత సంవత్సరం ఆగస్టులో జరిపిన సర్వేలో 29 శాతం మంది అమిత్కు ఓటేయగా ఇప్పుడు 25 శాతం మంది మాత్రమే మద్దతు తెలిపారు. ప్రాంతాల వారీగా చూస్తే దక్షిణాదిన అమిత్ షాకు మద్దతు అధికంగా ఉంది. మోడీ వారసుడిగా అమిత్ ఉంటే బాగుంటుందని 31 శాతం మంది అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా చూస్తే ఈ మద్దతు 25 శాతం మాత్రమే ఉంది. మరోవైపు యోగి ప్రజాదరణ కూడా తగ్గుతోంది. గత సంవత్సరం ఆగస్టులో యోగిని 25 శాతం మంది సమర్థించగా ఇప్పుడు 19 శాతం మంది మాత్రమే బలపరుస్తున్నారు.

హర్యానా కాంగ్రెస్దే

త్వరలో జరగబోయే హర్యానా శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ఆధిక్యతను చాటుకుంటుందని ఎంఓటీఎన్ సర్వే అంచనా వేసింది. లోక్సభకు ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఆ రాష్ట్రంలోని పది స్థానాల్లో ఆరింటిని కాంగ్రెస్ గెలుచుకుంటుందని సర్వే చెబుతోంది. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ చెరో ఐదు స్థానాలు గెలుచుకున్నాయి.

## రాజకీయంగా ఎదుర్కోలేక పల్లా రాజేశ్వర్రెడ్డిపై అక్రమ కేసులు : హరీశ్రావు



హైదరాబాద్: హైదరాబాద్ లో చెరువులు, ప్రభుత్వ భూములను పరిరక్షించడం కోసం ఏర్పాటైన హైడ్రా అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి సంబంధించిన అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, గాయత్రి ఎడ్యుకేషన్ ట్రస్ట్ భవనాలను నాదం చెరువు బఫర్ జోన్లో నిర్మించారంటూ ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో హైడ్రా వాటిపై చర్యలకు ఉపక్రమించబోతుందని సమాచారం. దీనిపై తాజాగా బీఆర్ఎస్ నేతలు స్పందించారు. మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. రాజకీయంగా ఎదుర్కోలేక పల్లా రాజేశ్వర్రెడ్డిపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రం లో 36 శాతం డెంగ్యూ కేసులు పెరిగాయని.. డెంగ్యూ కేసులపై రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సమీక్ష కూడా చేయ లేదని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందులు లేవని.. ప్రజల ఆరోగ్యం కంటే ఏదైనా ముఖ్యమైనది ఉందా? అని నిలదీశారు. రాష్ట్రంలో పారిశుద్ధ్య అస్తవ్యస్తంగా మారిందని.. రాష్ట్రంలో 'హెల్త్ ఎమర్జెన్సీ' పరిస్థితి ఉందని.. అది పట్టించుకోకుండా రాజకీయ బుల్లింగ్కు ప్రభుత్వం పాల్పడుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు. డెంగ్యూపై సమీక్ష చేయకుండా.. విపక్షాలపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.

## కోల్కతా రేప్ ఘటనపై సీబీఐ దర్యాప్తు వేగవంతం.. సందీప్ ఘోష్తో సహా ఆరుగురికి పాలిగ్రాఫ్ టెస్ట్లు





ఢిల్లీ : కోల్కతా రేప్ ఘటనపై సీబీఐ దర్యాప్తు ఊపందుకుంది. ఆర్జీ కర్ ఆస్పత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ఘోష్తో సహా ఆరుగురికి పాలిగ్రాఫ్ టెస్ట్లు చేశారు. అవినీతి ఆరోపణలపై సందీప్ ఘోష్పై సీబీఐ కేసు నమోదు చేసింది.

వివరాల్లోకి వెళ్తే.. కోల్కతా డాక్టర్ హత్యాచార ఘటనపై సీబీఐ దర్యాప్తును వేగవంతం చేసింది. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్పై సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు. అవినీతి ఆరోపణలపై సందీప్ ఘోష్పై కేసు నమోదు చేయాలని కోల్కతా హైకోర్టు ధర్మాసనం జారీ చేసిన ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసు నమోదు చేసింది. సందీప్ ఘోష్ హయాంలో ఆర్ జీ కర్ మెడికాల్ కాలేజీలో భారీగా ఆర్థిక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కోర్టు ఆదేశాలతో సందీప్ ఘోష్తో పాటు మరో నలుగురికి సీబీఐ అధికారులు పాలిగ్రాఫ్ టెస్ట్ నిర్వహించారు. నిందితుడు సంజీవ్రాయ్కు ఆదివారం పాలిగ్రాఫ్ టెస్ట్ను నిర్వహిస్తారు. ఘటన జరిగిన రోజు ఆసుపత్రిలో విధి నిర్వహణలో ఉన్న వైద్యులకు సీబీఐ పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించింది. ఈ హత్యాచార ఘటన జరిగిన కొద్ది రోజులకే ఆయన ఆసుపత్రి ప్రిన్సిపల్ పదవికి రాజీనామా చేశారు. దీంతో మమతా బెనర్జీ ప్రభుత్వం ఆయన్ని మరో కీలక పదవిలో నియమించింది. ఈ కంపై హైకోర్నియామటు స్పందించింది. ఆయన్ని దీర్ఘ కాలిక సెలవుపై పంపాలని ఆదేశాలు జారీ చేసింది. కోల్కతా లేడీ డాక్టర్ రేప్ అండ్ మర్డర్ ఘటనపై ఆందోళనతమలు మరింత ఉధృయ్యాయి. భారీవర్షంలో %బాఖీ×% కార్యకర్తల ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై యి. భారీవర్షంలో %బాఖీ×% కార్యకర్తల ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపైవాస్తవాలు కప్పిపుచ్చేందుకు బెంగాల్ సర్కార్ ఇప్పటికి కూడా ప్రయత్నిస్తోందని %బాఖీ×% నేతలు విమర్శించారు. డాక్టర్పై హత్యాచార ఘటనకు బాధ్యత వహిస్తూ సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కోల్కతాలో సైంటిస్టులు కూడా భారీ ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రుల్లో వైద్యులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## సోపోర్లో పోలీసు పోస్ట్ను లక్ష్యంగా ఉగ్రదాడులు.. ఒక ఉగ్రవాది హతం, సైనికుడికి గాయాలు



ఢిల్లీ : జమ్మూ కాశ్మీర్లోని బారాముల్లా జిల్లా సోపోర్లో భద్రతా బలగాల బృందం ఒక ఉగ్రవాదిని హతమార్చింది. శనివారం మధ్యాహ్నం వాటర్గామ్ రఫీలోని పోలీస్ పోస్ట్పై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. పోలీస్ స్టేషన్ ఉగ్రవాదులు కాల్పులు జరిపిన తర్వాత పోలీసు సిబ్బంది కూడా రంగంలోకి దిగారు. ఎన్కౌంటర్లో భద్రతా బలగాల సైనికుడు కూడా గాయపడ్డాడు. అంతకుముందు సోమవారం కూడా ఉధంపూర్ జిల్లాలో జమ్మూ కాశ్మీర్ పోలీస్ ఫోర్స్ , స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ (%బూ+%)పై ఆకస్మికంగా ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ ఘటనలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్పిఎఫ్) ఇన్స్పెక్టర్ మృతి చెందారు.

గస్తీ బృందాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్ర దాడులు :- బసంత్గఢ్లోని మారుమూల దూదు ప్రాంతంలో ఎస్ఓజి, సిఆర్పిఎఫ్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడ్డారు. అప్పుడు ఆకస్మికంగా కూర్చున్న జవాన్లపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఉగ్రదాడిలో సీఆర్పీఎఫ్ 187వ బెటాలియన్కు చెందిన ఇన్స్పెక్టర్ కుల్దీప్ సింగ్ కి తీవ్రంగా గాయాలు అయ్యారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. ఈ దాడి తర్వాత భద్రతా బలగాలు ప్రతీకార చర్యలుగా దాడులు ప్రారంభించడంతో ఉగ్రవాదులు సంఘటనా స్థలం నుండి పారిపోయారు. దాడి తర్వాత, అదనపు భద్రతా దళాలను సంఘటనా స్థలానికి పంపారు. ఉగ్రవాదుల కోసం వెతకడానికి ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కూడా నిర్వహించారు.

వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు :-

కేంద్ర పాలిత ప్రాంత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జమ్మూకశ్మీర్లో ఒకదాని తర్వాత ఒకటి ఉగ్రదాడులు జరుగుతున్నాయి. దాదాపు పదేళ్ల తర్వాత రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అంతకుముందు 2014లో ఎన్నికలు జరిగాయి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత 2019లో ఎన్నికలు జరగలేదు. జమ్మూకశ్మీర్లో మూడు దశల్లో ఓటింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. మొదటి దశను సెప్టెంబర్ 18న, రెండో దశ ఎన్నికలను సెప్టెంబర్ 25న, మూడో దశ ఎన్నికలను అక్టోబర్ 1న జరగనున్నాయి. అదే సమయంలో అక్టోబర్ 4న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఇలాంటి ఘటనల ద్వారా లోయలో భయాందోళన వాతావరణం సృష్టించేందుకు ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని భావిస్తున్నారు.

లోయలో అదనపు సైనికులను మోహరింపు :-ఎన్నికల దృష్ట్యా లోయలో భద్రతా ఏర్పాట్లను కూడా పటిష్టం చేస్తున్నారు. అదనపు సైనికులను మోహరిస్తున్నారు. సున్నితమైన ప్రాంతాల్లో మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటింగ్ సమయంలో ఉగ్రవాదుల ఉనికి తరచుగా కనిపించే ప్రాంతాలలో ప్రతి మూల మూల్లో సైనికులను మోహరిస్తున్నారు.

## 'జమ్మూకశ్మీర్లో జిన్నా రాజ్యాంగమే కావాలా..' కాంగ్రెస్పై కిషన్ రెడ్డి ఫైర్

ఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే జమ్మూకశ్మీర్లో ఆర్టికల్ 370, ఆర్టికల్ 35%బూ% పు నరుద్ధరిస్తామంటూ నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ) మేనిఫెస్టోలో ప్రకటించడాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. తాము దళితులు, బీసీలు, గిరిజనుల రిజర్వేషన్ల కోసం చేస్తున్న ప్రయత్నాలకు.. నేషనల్ కాన్ఫరెన్స్ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని మండిపడ్డారాయన. అలాంటి పార్టీతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ నేతలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జమ్మూ కశ్మీర్లో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా.. జిన్నా రాజ్యాంగాన్ని అమలు చేయాలనుకుంటున్నారా.? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. మహిళా కమిషన్ ఏర్పాటుతో పాటు ఫారెస్ట్ డ్వెల్లర్స్ చట్టం, సఫాయీ కర్మచారి వంటి ఎన్నో చట్టాలు అక్కడ అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలకు రిజర్వేషన్లు లాంటి మార్పులు ఎన్నో జమ్మూకశ్మీర్లో తీసుకొస్తే.. వాటిని తొలగించి జిన్నా రాజ్యాంగమే అక్కడుండాలని కాంగ్రెస్, ఎన్సీ పార్టీలు మాట్లాడు తుంటాయని ధ్వజమెత్తారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా 'శంకరాచార్య హిల్' పేరు మారు స్తామని ఎన్సీ ప్రకటించడాన్ని కాంగ్రెస్ సమర్థిస్తుందా.? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. అలాగే కశ్మీర్కు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలన్న డిమాండ్తో.. రాష్ట్రంలో విభజన రాజకీయాలకు బాటలు వేస్తున్న నేషనల్ కాన్ఫరెన్స్ కుట్రలు, కు తంత్రాలకు కాంగ్రెస్ పార్టీ సమాధానమేంటో చెప్పాలని మండిపడ్డారు కిషన్ రెడ్డి.

# శూర్వీర్ వెనుక లక్ష్యమిదే..!

- హిందూ రాష్ట్ర ఏర్పాటుకు కుట్ర-మత ఛాందసవాదులతో సంబంధాలు
- నిలువెల్లా ముస్లిం వ్యతిరేకత
- విషం చిమ్మే ప్రసంగాలు
- కేంద్రమంత్రి వత్తాసు

హిందూ జనజాగృతి సంస్థ జూన్లో గోవాలో వైష్విక్ హిందూ రాష్ట్ర మహోత్సవాన్ని నిర్వహించింది.



'హిందూ దేశం నుండి హిందూ ప్రపంచం' అనే నినాదంతో దీనిని ఏర్పాటు చేశారు. హిందువులకు అవసరమైన సాయం అందించడానికి హిందువులు ఏర్పాటు చేసుకున్న శూర్వీర్ కార్యక్రమం వ్యవస్థాపకుడు వీరేంద్ర పాండే దీనికి హాజరై ఇరవై నిమిషాల పాటు ప్రసంగించారు. ఇంటిలోకి 'ఆ వ్యక్తులను అనుమతించవద్దు' అని ఆయన హిందువులను హెచ్చరించారు. ఆ వ్యక్తులంటే ఆయన ఉద్దేశంలో ముస్లిం మైనారిటీలు.

న్యూఢిల్లీ : శూర్వీర్ ప్రోగ్రామ్ వెబ్సైటులో కూడా దాదాపు ఇలాంటి పదజాలమే కన్పిస్తుంది. అది అర్బన్ కంపెనీ మాదిరిగా ఉండాలని అనుకుంటోంది. అందులో సేవలు అందించే వారు, పొందే వారు అందరూ హిందువులే. శూర్వీర్ వెబ్సైటులో సిక్కుల గురువు గురు గోవింద సింగ్ చిత్రాలు కన్పిస్తాయి. ఆయన మొఘల్ సైన్యంతో అనేక పోరాటాలు చేశారు. 'మనం సంపాదించే ప్రతి రూపాయి మన ప్రజలకే చేరాలి. ఆ దిశగా మనమంతా నిర్మాణాత్మకంగా ఏకం కావాలి' అని శూర్వీర్ ప్రోగ్రామ్ మిషన్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చింది. శూర్వీర్ ప్రోగ్రామ్ విచ్ఛిన్నకర, వివక్షాపూరిత విధానాలను హర్షించే వారిలో కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిజా సింగ్ కూడా ఉన్నారు. ఆయన శూర్వీర్ను పొగడ్తలతో ముంచెత్తారు.

పెరుగుతున్న 'బహిష్కరణ' పిలుపులు

ముస్లింలను ఆర్థికంగా బహిష్కరించాలని పిలుపునివ్వడం ఇటీవలి కాలంలో తరచుగా కన్పిస్తోంది. 2022 అక్టోబరులో ఢిల్లీలో వీహెచ్పీ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో బీజేపీకి చెందిన పశ్చిమ ఢిల్లీ ఎంపీ ప్రవేష్ వర్మ బహిరంగంగానే ఇలాంటి పిలుపు ఇచ్చారు. 2023లో గుజరాత్లో మతపరమైన హింస చెలరేగింది. ముస్లింలతో ఆర్థికపరమైన లావాదేవీలు జరపబోమని కొన్ని గ్రామాల ప్రజలు వీడియోలు విడుదల చేశారు. అదే ఏడాది హర్యానాలోని ను%ం%లో మత హింస జరిగింది. ఆ తర్వాత గుర్గావ్లో నిర్వహించిన మహా పంచాయత్కు పలు గ్రామాల ప్రతినిధులు హాజరయ్యారు. ముస్లింలను ఆర్థికంగా, సామాజికంగా బహిష్కరించాలని ఆ సమావేశం పిలుపునిచ్చింది. ఇటీవల కన్వర్ యాత్ర సందర్భంగా ఉత్తరప్రదేశ్లోని ముజఫర్నగర్ అధికారులు వివాదాస్పద ఆదేశాలు జారీచేశారు. యాత్ర సాగే మార్గంలో ఉండే హోటళ్లు, దాభాలు, వీధి వ్యాపారులు తమ పేర్లను ప్రదర్శించాలని సూచించారు. అయితే కోర్టు జోక్యంతో ఆ ఆదేశాలు అమలు కాలేదు.

ఎన్జీఓనని చెప్పుకుంటుంది

శూర్వీర్ ప్రోగ్రామ్ న్యాయపరమైన లొసుగుల నుండే కాకుండా రాజకీయ పార్టీ సభ్యుల నుండి కూడా ప్రయోజనం పొందుతోంది. తాను ఏడువేలకు పైగా సేవలు అందిస్తున్నానని శూర్వీర్ తన వెబ్సైటులో తెలిపింది. న్యూ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ పేరిట ఉన్న ప్రభుత్వేతర సంస్థ బ్రాండ్ పేరే శూర్వీర్ ప్రోగ్రామ్ అని చెప్పుకుంది. కానీ శూర్వీర్ ప్రోగ్రామ్ హిందూ రాష్ట్రాన్ని గురించే ప్రబోధిస్తుంది.

అందరిదీ విద్వేషమే

దీనిలోని కొందరు నాయకులు ముస్లింలకు వ్యతిరేకంగా విద్వేష ప్రసంగాలు చేస్తుంటారు. ఈ ప్రోగ్రామ్తో మిలిటెంట్ హిందూ పూజారి యతి నరసింహానంద సరస్వతికి సంబంధం ఉంది. ఆయన యూపీలోని దస్నా దేవి ఆలయానికి అధిపతి. ఆయనపై 20 కేసులు ఉన్నాయి. 2022లో ముస్లిం వ్యతిరేక ఉపన్యాసం ఇచ్చినందుకు అరెస్టయ్యాడు కూడా. ఈ భూమి నుండి ఇస్లాంను తుడిచివేయాలని, ముస్లిలందరూ ఉగ్రవాదులేనని ఆయన తన ప్రసంగంలో విషం చిమ్మారు. శూర్వీర్ ప్రోగ్రామ్తో హిందూ జాగృతి సమితికి కూడా సంబంధం ఉంది. భారతదేశాన్ని హిందూ రాష్ట్రంగా ప్రకటించి హిందువులను ఏకం చేయడమే దాని ఉద్దేశం. 2014లో ఏర్పడిన అడ్మినిస్ట్రేటర్ కమిటీకి శూర్వీర్తో అనుబంధం ఉంది. దానికి 2,200 వాట్సప్ గ్రూపులు, ఇతర మీడియా వేదికలు ఉన్నాయి. వాటి ద్వారా మతపరమైన విద్వేషాలను వ్యాపింపజేస్తుంది. ముస్లిం వ్యతిరేక ప్రచారం చేసే జైపూర్ డైలాగ్స్ అనే వెబ్సైట్ శూర్వీర్ ప్రోగ్రామ్ను వెనకేసుకొస్తోంది.

అన్ని సేవలూ వారికే

శూర్వీర్ ప్రోగ్రామ్లో ఎవరైనా తన పేరు నమోదు చేసుకోవచ్చు. కానీ సభ్యత్వం పొందాలంటే ఆరు నెలలకు రూ.600, ఐదు సంవత్సరాలకు రూ.5,100 చెల్లించాలి. ఇది సమాజం కోసం చేసే పని అని, అందిస్తున్న సేవలకు ఎలాంటి రుసుము వసూలు చేయబోమని దాని వెబ్సైట్ చెబుతోంది. ఇది అందించే సేవలు అనేకం. ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, రిసెప్షనిస్టులు, ఆఫీస్ సిబ్బంది, ఇంజినీర్లు, మెకానిక్కులు, డ్రైవర్లు, డెలివరీ సిబ్బంది, టైలర్లు, సెక్యూరిటీ గార్డులు, బార్బర్లు, కేర్టేకర్లు, కార్మికులు, సాంకేతిక సిబ్బంది, టిఫిన్ సర్వీస్ అందించే వారు, కళాకారులు, బ్యుటీషియన్లు, ట్రైనర్లు, వైద్య సేవలు అందించే వారు, ఫొటోగ్రాఫర్లు, కార్పెంటర్లు, టెంట్ సామగ్రి అందించే వారు, డెకొరేటర్లు, కేటరర్లు, డాన్స్ నేర్పేవారు%ొ%ఇలా అందరూ హిందువులే ఉంటారు. వీరిని హిందువుల ఇళ్లకు మాత్రమే పంపుతారు. దీంతో చాలా మందికి చాలినంత ఉపాధి లభించడం లేదు.

ఇలా విష బీజాలు

'నగరాల్లో అనేక మంది పనికి వెళతారు. ఇంట్లో తల్లి, అక్క, చెల్లి ఉంటారు. అలంటప్పుడు ఏదో ఒక పనికి ఆ వ్యక్తిని పిలిచారనుకోండి. అతను మీ ఇంటి సమాచారం మొత్తాన్నీ తెలుసుకుంటాడు. కుటుంబ సభ్యుల వివరాలు ఆరా తీస్తాడు. ఎవరు ఎప్పుడు బయటికి వెళతారో గ్రహిస్తాడు. విశ్వసనీయుడు కాని అలాంటి వ్యక్తిని ఇంటిలోకి అనుమతిస్తే 80-90 శాతం జిహాద్ అక్కడే వేళ్లూనుకుంటుంది' అని వీరేంద్ర పాండే హెచ్చరికలు జారీ చేశారు. ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని ఆయన ఈ వ్యాఖ్యలు చేశాడని ఇట్టే అర్థమవుతోంది. 'సేవలు అందించే హిందూ వ్యక్తి ఓ పనికి300 రూ.-400 తీసుకుంటే అదే పనికి వారు (ముస్లింలు) రూ.250 తీసుకుంటారు. మనం హిందూత్వ గురించి చర్చిస్తాం. కానీ మన ఇంటిలో హిందూ యేతర వ్యక్తి కూర్చుంటాడు. ఇలా పది సంవత్సరాలు గడిస్తే చాలా ప్రాంతాల్లో హిందువులు దొరకడమే గగనమవుతుంది. కాబట్టి వారిని ఆర్థికంగా బహిష్కరించాలి. వారితో భౌతికంగా పోరాడేందుకు ప్రజలు సమర్థులా కాదా అన్నది నాకు తెలీదు. అయితే మన సమాజంలో చాలా మంది పోరాడగలరు. భౌతికంగా పోరాడలేని వారు ఆర్థికంగా వారిని బహిష్కరించండి' అని పిలుపునిచ్చారు.

# అదృశ్య గోదావరిపై ఆరేళ్ల క్రితమే నివేదిక

- 4 అంశాలపై 29 సంవత్సరాల అధ్యయనం
- ఇద్దరు ముఖ్యమంత్రులకు నివేదించిన నిపుణులు
- అయినా పట్టించుకోని పాలకులు

అమరావతి : గోదావరి జలాలు నదీ గర్భంలోనే పెద్ద ఎత్తున అదృశ్యమౌతున్నాయంటూ ప్రజాశక్తి ప్రచురించిన కథనం కలకలం రేపింది. నీటిపారుదల శాఖ వర్గాలతో పాటు, ఆ రంగానికి చెందిన నిపుణుల్లో చర్చనీయాంశమైంది. ఇప్పటికే వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉండటంతో ప్రాజెక్టు భవితవ్యంపై కూడా ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు, గోదావరిలో పెద్ద మొత్తంలో నీళ్లు అదృశ్యమౌతున్నాయంటూ కేంద్ర జలవనరుల సంఘం రూపొందించిన నివేదిక కనీసం ఆరు సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వానికి అందినట్లు సమాచారం. నిజానికి అంతకు కొన్ని సంవత్సరాల ముందే ఈ సమాచారం ప్రభుత్వానికి అందిందని తెలిసింది.

ఎంత నీరు మాయం..?




అత్యధికంగా 15.08.1983 న కోయిదా వద్ద 58,616 క్యూసెక్కుల ప్రవాహం నమోదు కాగా, అక్కడికి 53 కిలోమీటర్ల దూరం ఉన్న పోలవరం వద్ద 40,176 క్యూసెక్కుల నీటి ప్రవాహం మాత్రమే నమోదైంది. అంటే,17,900 క్యూసెక్కుల (55 టిఎంసిలు) నీరు మాయమైంది. 29 సంవత్సరాల కాలంలో ఒక్కరోజులో లీకేజి అయిన నీటిలో ఇది అత్యధికం! ఈ అధ్యయనం ఆధారంగా భారీ వరద ప్రవాహం ఉన్న సమయంలో సగటున రోజుకు 28 టిఎంసీల నీరు నష్టపోతున్నట్లు నిపుణులు లెక్క తేల్చారు.



# కపూర్ బ్యూటీ నుదిటన నట భూషణ్ రింగ్!

ఖుషీ కపూర్ ఇన్ స్టా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. హీరోయన్ గా ఎంట్రీ ఇవ్వడానికి ముందే అమ్మడు ఫాలోయింగ్ లోపీక్స్ కి చేరుతుంది. ఇప్పటికే అమ్మడి ఖాతాలో మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇదంతా హీరోయిన్ కాక ముందే..ఇక నటిగా ఎంట్రీ ఇచ్చిన తర్వాత మామ్ ఇమేజ్ తో ఇంకే స్థాయికి రీచ్ అవుతుందో చెప్పాల్సిన పనిలేదు. ఇన్ స్టా లో ఇప్పటికే ఖుషీ హాట్ అందాలతో ఎన్నో ఫోటోలను పోస్ట్ చేసింది. తాజాగా అమ్మడు మరో కొత్త ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా మల్టీకలర్ డిజైరన్ ఔట్ ఫిట్ లో మిరుమిట్లు గొలుపుతుంది. టాప్ టూ బాటమ్ సింగిల్ డిజైన్ లో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. డ్రెస్ ని మ్యాచ్ చేస్తూ ఎంపిక చేసుకున్న యాక్సరసీన్..ముస్తాబైన విధానం చూపరులను ఆకట్టుకుటుంది. ముఖ్యంగా అమ్మడి హెయిర్ స్టైల్ సంథింగ్ స్పెషల్ గా హైలైట్ అవుతుంది. నుదిటిన చిన్న హెయిర్ రింగును యాడ్ చేసింది. నట భూషణ్ శోభన్ బాబు రింగులా హైలైట్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అమ్మడి ఫాలోవర్లు ఆసక్తికర కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇదే ఏడాది అమ్మడు నటిగా లాంచ్ అవుతుంది. దీంతో ఖుషీ ఇన్ స్టా యాక్టివిటీని మరింత స్పీడప్ చేసింది. వరుస ఫోటో షూట్లతో అలరిస్తుంది. ఫాలోవర్ల సంఖ్యను అంతకంతకు పెంచుకుంటుంది. ఇప్పటికే %-%ది అర్చిస్%-% తో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. అయితే అది ఓటీటీకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో పరిచయం చేసే బాధ్యత కరణ్ జోహార్ తీసుకున్నారు. తన బ్యానర్లోనే హీరోయిన్ గా లాంచ్ చేస్తున్నారు. తొలి సినిమాకంటే ముందే రెండవ సినిమా కూడా అదే బ్యానర్ లో అగ్రిమెంట్ చేసుకున్నారు.







# సోఫాలో తారా జువ్వలా సారా!

బాలీవుడ్ లో పటౌడీ వారసురాలు సారా అలీఖాన్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడి కెరీర్ జెట్ స్పీడ్ తో పరుగులు పెడుతోంది. ఇప్పటికే రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. మరో మూడు సినిమాలతో ఇదే ఏడాది అలరించడానికి రెడీ అవుతుంది. టోటల్ గా 2024 లో ఐదు సినిమాలతో కుర్ర భామల్లో తానెంత బిజీగా ఉందన్న సంగతి ఆ రకంగా చెప్పకనే చెబుతుంది. కొన్ని కొత్త అవకాశాలు క్యూలో ఉన్నాయి. సమయం కలిసొస్తే స్నేహితురాలు జాన్వీ కపూర్ తరహాలో టాలీవుడ్ లోనూ లాంచ్ అయ్యే అవకాశం ఉంది. సరైన ఛాన్స్ రావాలేగానీ అమ్మడు కూడా రెడీగానే ఉంది. ఇప్పటికే డాడ్ సైఫ్ అలీఖాన్ సౌత్ సినిమాలు టార్గెట్ గా పనిచేస్తున్న సంగతి తెలిసిందే. వరుసగా పాన్ ఇండియా చిత్రాల్లో భాగమవుతున్నారు. ఇదే ఇమేజ్ తో డాటర్ ని లాంచ్ చేయాలని సైఫ్ భావిస్తున్నాడు. మరి అది ఈ ఏడాది జరుగుతుందా? లేదా? అన్నది చూడాలి. ఇక సారా బ్యూటీ సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. రెట్టించిన ఉత్సాహంతో కొత్త ఫోటోలతో కుర్రకారుని అలరిస్తుంది. డిజైనర్ దుస్తులతో పాటు సంప్రదాయ చీరందంలో తళుక్కున మెరుస్తుంటుంది. ఫ్యాషన్ వరల్డ్ లో నిరంతరం సంథింగ్ స్పెషల్ గా హైలైట్ అవ్వడానికి ప్రయత్నిస్తుంది. తాజాగా అమ్మడు జీన్స్ డిజైన్ ఔట్ ఫిట్ లో తళుక్కున మెరిసింది. మోకాళ్ల నుంచి పాదల వరకూ మ్యాచింగ్ జీన్స్ సాక్సులు...షూస్ ధరించింది. సోఫాలో వివిధ భంగిమల్లో కెమారాకి ఫోజులిచ్చింది. అంతే కాదు వివిధ రకాల దుస్తుల బ్రాండ్ ని ప్రమోట్ చేస్తూ తనమైన మార్క్ బ్యూటీని హైలైట్ చేసింది. అన్నింటికి బ్యాక్ గ్రౌండ్ లొకేషన్ మాత్రం కామన్ గా ఒకటే కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.




# రెడ్ డ్రెస్‌లో అందమైన విలన్




హిందీ బుల్లి తెర ప్రేక్షకులకు పలు షో ల ద్వారా సుపరి చితురాలు అయిన మౌని రాయ్ బాలీవుడ్ లో అడుగు పెట్టి పలు సినిమాల్లో నటించింది. 2006 లో ఏక్తా కపూర్ డ్రామా క్యూంకి సాస్ భీ కభీ బహు థీ తో ఎంట్రీ ఇచ్చింది. పలు డాన్స్ షో లతో పాటు రియాల్టీ షో ల్లో కూడా మౌని రాయ్ సందడి చేసింది. సౌత్ ప్రేక్షకులకు బ్రహ్మాస్త్ర సినిమా ద్వారా మౌని రాయ్ చేరువ అయ్యింది. బ్రహ్మాస్త్ర సినిమాలో విలన్ గా నటించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించడంతో పాటు లేడీ విలన్ గా బాగా సెట్ అవుతుంది అంటూ ప్రశంసలు సొంతం చేసుకుంది. నాగిన్ సీరియల్ తో దేశ వ్యాప్తంగా బుల్లి తెర ప్రేక్షకులను అలరించిన మౌని రాయ్ ఐఫా అవార్డ్ తో పాటు రెండు ఐటీఏ అవార్డులను మరియు రెండు ఫిల్మ్ ఫేర్ అవార్డులకు నామినేషన్ లను దక్కించుకుంది. ఈ సంవత్సరం ఇప్పటికే బ్లాక్ అవుట్, వేద మరో సినిమాలో నటించింది. ప్రస్తుతం ఈమె వజిర్టీ అనే విభిన్నమైన సినిమాలో నటిస్తోంది. ఆ మధ్య ఈమెకు ఒక తెలుగు ఆఫర్ వచ్చిందని వార్తలు వచ్చాయి. హిందీ ప్రాజెక్ట్ లతో బిజీగా ఉండటం వల్ల ఆ సినిమాను కాదన్నట్లుగా అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ విషయమై మౌనీ రాయ్ స్పందించలేదు. నటిగా మౌని రాయ్ ఎంత బిజీగా ఉన్నా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఫోటోలకు కొదవ ఉండదు. చాలా మంది హీరోయిన్స్ మాదిరిగా కాకుండా మౌని రాయ్ చాలా స్పెషల్ ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ మంది ఫాలోవర్స్ ను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. తాజాగా మరో అందమైన ఫోటో షూట్ తో మౌని రాయ్ సోషల్ మీడియాలో సందడి చేస్తుంది. ఈసారి రెడ్ డ్రెస్ లో మౌని రాయ్ చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ తో పాటు ఆమె ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తూ ఫోటోలకు లైక్ కొడుతూ షేర్ లు కొడుతున్నారు. ఒకానొక సమయంలో అత్యధిక పారితోషికం అందుకున్న టీవీ స్టార్ గా మౌని రాయ్ నిలిచింది. టైమ్స్ ఆఫ్ ఇండియా ఒక ఆర్టికల్ లో నాగిన్ సీరియల్ ను ఆమెకు గేమ్ ఛేంజర్ గా అభివర్ణించింది. సినిమా ఇండస్ట్రీలో ఆమె సుదీర్ఘ కాలంగా కొనసాగుతూ వస్తున్నప్పటికీ బ్రహ్మాస్త్ర సినిమా ఆమెకు గేమ్ ఛేంజర్ గా నిలిచింది. ప్రస్తుతం ఆమె చేతిలో పలు సినిమాలు ఉన్నాయి. కొన్ని షూటింగ్ దశలో ఉంటే.. కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. భవిష్యత్తులో మౌని రాయ్ సౌత్ లో కూడా నటిస్తుందేమో చూడాలి.



# ఎల్లో చీరలో 'మొదటి సినిమా' హీరోయిన్



2005 సంవత్సరంలో నవదీప్ హీరోగా నటించిన 'మొదటి సినిమా' తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ పూనమ్ బజ్వా. తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. మొదటి సినిమా నిరాశ పరిచిన కూడా వరుసగా ఆఫర్లు వచ్చాయి. అయితే ఈ అమ్మడు వచ్చిన ప్రతి ఆఫర్ ను కమిట్ అవ్వడం వల్ల వరుసగా డిజాస్టర్స్ పడ్డాయి. దాంతో మెల్ల మెల్లగా ఈ అమ్మడి కెరీర్ లో డౌన్ ఫాల్ స్టార్ట్ అయ్యింది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడు టాలీవుడ్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. టాలీవుడ్ లో ఆఫర్లు తగ్గిన వెంటనే కన్నడం, తమిళం మరియు మల యాళం సినిమాల వైపు చూసింది. అదృష్టం కొద్ది టాలీవుడ్ లో దక్కని హిట్స్ మరియు కమర్షియల్ పాత్రలు ఇతర భాషల్లో దక్కాయి. దాంతో వరుసగా అక్కడ సినిమాలు చేసింది. అప్పుడప్పుడు తెలుగు లో కూడా మెరిసింది కానీ ఎప్పటి మాదిరిగానే టాలీవుడ్ ప్రేక్షకులు ఈమె ను తిరస్కరిస్తూ వచ్చారు. సోషల్ మీడియాలో పూనమ్ బజ్వా అందమైన ఫోటోలు షేర్ చేయడం ద్వారా రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. తాజాగా మరోసారి అందమైన ఫోటోలతో వార్తల్లో నిలిచింది. ఈసారి ఎల్లో చీర కట్టు తో నడుము అందం చూపిస్తూ, చీరలో ఇంతకు మించి అందంగా ఎవరు ఉండరేమో అన్నంత అందంగా పూనమ్ బజ్వా కనిపిస్తోంది. ఆకట్టుకునే అందం తన సొంతం అంటూ ఈ ఫోటోలతో చెప్పకనే చెబుతోంది. అందమైన ఈ అమ్మడి అందానికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. తెలుగు లో ఇంతటి అందానికి దక్కాల్సిన ఆఫర్లు దక్కలేదు అంటూ కొందరు తెలుగు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటే కొందరు మాత్రం తెలుగు లో కంటే ఇతర భాషల్లో ఈమె ఎక్కువ ఆఫర్లు తెచ్చుకోవడం సంతోషం అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు. పంజాబీ ముద్దుగుమ్మ అయిన పూనమ్ బజ్వా 2005 లో మిస్ పూణే కిరీటాన్ని సొంతం చేసుకుంది. మోడలింగ్ చేస్తున్న సమయంలో హైదరాబాద్ కి ఒక ర్యాంప్ షో కోసం వచ్చిన సమయంలో మొదటి సినిమా ఛాన్స్ దక్కిందట. 12వ తరగతి చదువుతున్న ఐదు నెలల సమయం ఉండటంతో ఆ గ్యాప్ లో సినిమాను అంగీకరించి పూర్తి సవా కి హీరోయిన్ మయంలోనే పూనమ్ బజ్వా ఛాన్స్ వచ్చిందట. కాలేజ్ కి పుణెలోని సింబయాసిస్ ఇంటర్చేసిందట. సినిమాల్లో నటిసినిమాల్లో నస్తూ కూడానేషనల్ యూనివర్శిటీలో ఇంగ్లిష్ లిటరేచర్ లో డిగ్రీని పూర్తి చేసింది. ప్రస్తుతం నటనపై పూర్తి దృష్టి పెట్టింది.

